నేడు TELUGU DAILY
విలేకరులు కావలెను
అనతికాలంలోనే పత్రికారంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన నేడు తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. తెలంగాణలోని 33 జిల్లాల్లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు. nedudailynews@gmail.comకు బయోడెటా పంపగలరు.
9346984911
9133445456



సంచలన వార్తలకు
# నేడు
TELUGU DAILY

గురువారం | 18.09.2025 | సంపుటి : 3 | సంచిక :144 | పేజీలు : 8 | వెల : 2/- | www.nedudailynews.com




25,300 ఎగువకు నిఫ్టీ 08

## పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

పాక్ అణుబెదరింపులకు లొంగేది లేదు

ఆపరేషన్ సిందూర్‌తో మనం సత్తా చాటాం

మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ



నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం అని మోదీ అన్నారు. 02

## తెలంగాణకు విమోచనం

దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో అతి ప్రధాన ఘట్టం

నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్

భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది

ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ధి చెప్పాం

తెలంగాణ విమోచన దినోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్



హైదరాబాద్, సెప్టెంబర్ 17 : నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారు అన్నారు..

మిగతా 3వ పేజీలో

## మధ్యతరగతికి ఉపశమనం కల్పించేలా జీఎస్టీ సంస్కరణలు



జిఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతికి ఊరట

ముఖ్యంగా వ్యవసాయరంగంపై భారీ ఓదార్పు

ఉప్పులు, పప్పులు, సబ్బులవంటి నిత్యావసరాల ధరలు తగ్గుదల

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి 04



04

## ఈవీఎంలపై అభ్యర్థుల కలర్ ఫొటో

బిహార్ ఎన్నికల వేళ..

ఈసీ కీలక నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 : ఈవీఎం మిషిన్ పై గుర్తులే కాకుండా అభ్యరథుల ఫోటోలు కూడా ఉండేలా చర్యలు చేపడతామని ఇసి తెలిపింది. ఓటర్లు కన్ఫ్యూజ్ అవుతూ కొన్ని సార్లు ఒకరికి వేయాల్సిన ఓటు మరొక అభ్యర్థికి వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇకనుంచి ఆ కన్ఫ్యూజన్ కు తావు లేకుండా మరింత క్లారిటీగా ఈవీఎం మిషన్లను తయారు చేస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఓటర్ ఫ్రెండ్లీగా ఉండేలా ఈవీఎంలను తయారు చేస్తున్నట్లు ఈసీ బుధవారం ప్రకటించింది.

## ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

దాని స్ఫూర్తి ఆధారంగానే తెలంగాణ పోరాటం

- సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది
- విద్యారంగంలో సమూల మార్పులు తీసుకువస్తున్నాం
- సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్న రైతు సంక్షేమ పథకాలు
- పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహణ.. ఫలితాల వెల్లడి
- సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం
- కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు
- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి



ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టామని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండా ను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 17 : బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశా లల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు క్రీడలకు ప్రాధా న్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తీసుకువస్తున్నామని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది.

మిగతా 2 లో



## సరైన సమయంలో జనంలోకి కేసీఆర్

- జనం కూడా కేసీఆర్ రాక కోసం ఎదురుచూస్తున్నారు
- రిజినల్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్‌లో మార్పు కుంభకోణం
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 17 : జనాల్లోకి ఎప్పుడు రావాలో కేసీఆర్‌కు తెలుసని, సరైన సమయంలో ప్రజల్లోకి వస్తారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజలు కూడా కేసీఆర్ రాక కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక కోసం ఏడు సర్వేలు చేయించామని, ఆ సర్వేల్లో అన్నింటిలోనూ భారత రాష్ట్ర సమితి గెలుస్తుందని తేలిందన్నారు.

మిగతా 2 లో

## నెత్తురోడిన నెల్లూరు



- నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
- రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న టిప్పర్
- ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే మృతి
- ఘటనపై సిఎం చంద్రబాబు, మంత్రులు దిగ్భ్రాంతి



నెల్లూరు,సెప్టెంబర్17: శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సంగం మండలం పెరమన వద్ద జాతీయ రహదారిపై కారును టిప్పర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో చిన్నారి సహా ఏడుగురు మృతి చెందారు. రాంగ్ రూట్‌లో టిప్పర్ వేగంగా వచ్చి కారును ఢీకొట్టి కొద్దిదూరం లాక్కెళ్లింది. టిప్పర్ కిందకు కారు వెళ్లడంతో అందులోని మృతదేహాలు నుజ్జునుజ్జయ్యాయి.



## తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ

తెలంగాణ రాజ్యాధికార పార్టీగా నామకరణం

పార్టీ జెండా.. కార్యవర్గ సభ్యుల ప్రకటన 02

తెలంగాణ రాజకీయాల్లో మరో కొత్త శక్తి అవతరించింది. ప్రజలకు బాగా పరిచయమైన తీన్మార్ మల్లన్న హైదరాబాదులో 'తెలంగాణ రాజ్యాధికారి పార్టీ (టీఆర్పీ)' పేరుతో కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించారు. ఈ పార్టీ ప్రధాన లక్ష్యం వెనుకబడిన తరగతులు (బీసీలు), పేదలు, కూలీలకు గౌరవం, హక్కులు, రాజకీయాల్లో సరైన వాటా కల్పించడమేనని మల్లన్న స్పష్టం చేశారు.






# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

- పాక్ అణుబెదిరింపులకు లొంగేది లేదు
- ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం
- మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ

**భోపాల్, సెప్టెంబర్ 17 :** నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోడీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం అని మోదీ అన్నారు. దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు. పుట్టిన రోజున మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ.. స్వస్థ్ నారీ – సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.




# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ

## తెలంగాణ రాజ్యసాధన పార్టీగా నామకరణం

**హైదరాబాద్, సెప్టెంబర్ 17 :** తెలంగాణలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ కొత్త రాజకీయ పార్టీని పెట్టారు. తన పార్టీకి తెలంగాణ రాజ్యసాధన పార్టీగానామకరణం చేశారు. ఈ మేరకు బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణా హోటల్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో కొత్త రాజకీయ పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించారు. తీన్మార్ మల్లన్న పార్టీ జెండాను రెండు రంగులతో ప్రత్యేకంగా రూపొందించారు. కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్సీ అయిన తీన్మార్ మల్లన్న ఆ తర్వాత పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లు– పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. బీసీ కులగణన సర్వేపై అనుచిత వ్యాఖ్యలు, పార్టీ విధానాలు ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడినట్లు కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్ అయ్యింది. దీంతో టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఈ ఏడాది ఫిబ్రవరి 5న ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. అయితే మల్లన్న నుంచి ఎలాంటి వివరణ రాకపోవడంతో మే 1న కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయన్ని సస్పెండ్ చేశారు. ఈ మేరకు బీసీ భావజాలాన్ని ప్రజల్లోకి మల్లన్న బలంగా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా తెలంగాణ రాజ్యాధికార పార్టీని ప్రకటించారు. అయితే ఈ పార్టీ తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి పాత్ర పోషిస్తుందో వేచి చూడాల్సిందే.




# వాసవి గ్రూపులో ఐటీ సోదాలు

## క్యాప్స్ గోల్డ్ సంస్థలోనూ తనిఖీలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 17 :** వాసవి రియల్ ఎస్టేట్ సంస్థ పై ఐటి సోదాలు నిర్వహించింది. క్యాప్స్ గోల్డ్‌కు వాసవి సంస్థ అనుబంధంగా ఉన్నట్లు గుర్తించారు. వాసవి సంస్థలో డైరెక్టర్ గా ఉన్న అభిషేక్, సౌమ్య కంపెనీలపై సోదాలు నిర్వహించింది ఐటీ శాఖ. క్యాప్స్ గోల్డ్ లో కూడా అభిషేక్, సౌమ్య డైరెక్టర్ గా ఉన్నారు.. వాసవికి సంబంధించిన 40 కంపెనీలకు సంబంధించిన వివరాలపై ఆరా తీశారు. వాసవి రియల్ ఎస్టేట్ గ్రూప్స్ పైన ఏకకాలంలో సోదాలు నిర్వహిం చింది ఐటీ శాఖ.. చందా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులపై ఐటీ సోదాలు నిర్వహించింది.. చందా కుటుంబ సభ్యులు డైరెక్టర్లుగా ఉన్న పలు కంపెనీలపై సోదాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్ తో పాటు వరంగల్లోనూ ఐటీ దాడులు చోటుచేసుకున్నాయి. వాసవి గ్రూప్ తోపాటు, కలాసా జ్యువెలరీ, క్యాప్స్ గోల్డ్ సంస్థలకు చందా కుటుంబ సభ్యులు డైరెక్టర్లుగా ఉన్నారు.. చందా శ్రీనివాసరావుతో పాటు, చందా అభిషేక్, చందా సుధీర్ నివాసాల్లో ఐటీ సోదాలు నిర్వహించారు.. క్యాప్స్ గోల్డ్ డైరెక్టర్ శ్రీనివాస్ ఇంట్లోఐటీ–సోదాలు చేశారు. బోయిన్‌పల్లిలోని లగ్జరీ గ్రీన్ విల్లాలో ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. లగ్జరీ గ్రీన్ విల్లాలోని మూడు విల్లాలలో ఐటి సోదాలు కొనసాగు తున్నాయి.. డైరెక్టర్ శ్రీనివాస్ ఇంట్లో సుమారు పది ఐటీ టీమ్ లు సోదాలు నిర్వహిస్తున్నాయి. హైదరాబాదులోని క్యాప్స్ గోల్డ్ కంపెనీపై ఐటి సోదాలు జరిగాయి. 15 చోట్ల సోదాలు నిర్వహించింది ఐటీ శాఖ. హైదరాబాద్, వరంగల్, విజయవాడ లో ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ నుంచి క్యాప్స్ గోల్డ్ కంపెనీ పెద్ద ఎత్తున గోల్డ్ కొనుగోలు చేస్తున్నట్లు గుర్తించారు. బంగారం కొనుగోలు చేసి రిటైల్ గోల్డ్ షాప్స్ కు అమ్ముతున్నట్లు తేలింది. క్యాప్స్ గోల్డ్ కంపెనీకి హోల్‌సేల్ గా ఉన్న సంస్థలపై ఐటి సోదాలు నిర్వహించింది. బంజారా హిల్స్ లోని క్యాప్స్ గోల్డ్ ప్రధాన కార్యాలయంలో ఐటీ సోదాలు నిర్వహించి పెద్ద ఎత్తున ఐటీ–చెల్లింపుల్లో అవకతవకలు పాల్పడ్డట్టు గుర్తించారు అధికారులు.

# ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

- దాని స్ఫూర్తి ఆధారంగానే తెలంగాణ పోరాటం
- సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది
- విద్యారంగంలో సమూల మార్పులు తీసుకువస్తున్నాం
- సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్న రైతు సంక్షేమ పథకాలు
- పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహణ.. ఫలితాల వెల్లడి
- సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం
- కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు
- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 17 :** ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టామని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తీసుకువస్తున్నామని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తా చాటారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా వారికి మేలు చేస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు ప్రకటించాం. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' వల్ల రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మా ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తెచ్చి సమర్థంగా అమలు చేస్తున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం. 904 టీఎంసీల సాధనకు ట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం. కృష్ణా జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎస్–ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా వెనకడుగు వేసేది లేదన్నారు.

### హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్

హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ ది వరల్డ్‌గా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి మన రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొస్తున్నాం. కాలుష్యం లేని నగరంగా మారుస్తున్నాం. మూసీ నది పక్కన జీవించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పిస్తాం. ఈ పరిధిలో ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పర్యాటకులను ఆకర్షించేలా మూసీ నదిని మారుస్తాం. ఈ ఏడాది డిసెంబర్ 9లోగా అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్నారు. త్వరలోనే మెట్రో విస్తరణ పనులు ప్రారంభిస్తాం. తెలంగాణ అంటేనే పోరాటాలు, త్యాగాలకు వేదిక. యువత పాలిట శాపంగా మారిన డ్రగ్స్ సమస్యను అరికడతాం. మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి. వీటిని అరికట్టడంలో మన పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను సిద్ధం చేస్తున్నాం. డిసెంబర్ 9న రాష్ట్ర ప్రజలకు దీన్ని అందిస్తాం. దేశానికి గొప్ప నగరం నిర్మించాలనే ఉద్దేశంతో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ తెస్తున్నాం. దీంతో రాష్ట్ర ఆదాయం బాగా పెరుగుతుంది. రీజినల్ రింగ్ రోడ్డును అభివృద్ధి సూచికగా తీర్చిదిద్దుతాం. 12 రేడియల్ రోడ్లు వేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రపంచ ఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది. 1948, సెప్టెంబర్ 17... ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛా పతాకాన్ని ఎగురవేసిన రోజు... ఈ గడ్డపై రాచరికానికి గోరీ కట్టి... ప్రజాపాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17. అందుకే ఇది ప్రజాపాలన దినోత్సవం. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ మన జీవన విధానం. ఆ స్వేచ్ఛ సాధనకు ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనది. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్దలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయేందుకు ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను.

### తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి

సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి. డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరో మైలురాయి. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో మొదలైన స్వరాష్ట్ర ప్రస్థానం తిరిగి మళ్లీ నియంతృత్వ నిర్బంధంలోకి జారిపోయిన తీరు గడచిన పదేళ్లలో మనం చూశాం. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజాపాలనను తెచ్చుకున్నామని అన్నారు. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకొని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని మేము ఈ రోజు పరిపాలన చేస్తున్నాం. అహంకారపు ఆలోచనలు, బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచనలనే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం. తప్పులుంటే దిద్దుకుంటున్నాం. మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నామని సీఎం రేవంత్ వివరించారు.

### అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ పడాలన్న తపన

అలాగే అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ పడాలన్న తపనతో పని చేస్తున్నాం. ప్రతి పేదవాడి ముఖంలో ఆనందమే లక్ష్యంగా సంక్షేమ చరిత్రను తిరగరాస్తున్నాం. ఏడు దశాబ్దాలుగా తెలంగాణ ఆశిస్తున్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మా ప్రభుత్వ ప్రాథమిక ఎజెండా. అభివృద్ధిలోనే కాదు... స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం విషయంలో కూడా తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా ఉంటుంది. విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేము నమ్ముతున్నాం. గొప్ప విజన్‌తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం. భవిష్యత్‌లో తెలంగాణ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి. విద్యపై మేము చేస్తున్న వ్యయం ఖర్చు కాదు... భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా భావిస్తున్నామని అన్నారు. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇన్నొవేషన్‌కు పెద్దపీట వేస్తున్నాం. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, తెలంగాణ రైజింగ్ 2047 రాష్ట్రాన్ని సగర్వంగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు అమరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

# యూరియా సరఫరాలో ముందుచూపు లేని కేంద్రం

- దేశీయంగా ఉత్పత్తి లేక విదేశాలపై ఆధారపడ్డాం
- తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల



**హైదరాబాద్, సెప్టెంబర్ 17 :** యూరియా సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సరైన ముందుచూపు లేదని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వం పై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో యూరియా ఉత్పత్తి తక్కువగా ఉందని, దానివల్ల యూరియా కోసం చైనా, జపాన్, జర్మనీ వంటి ఇతర దేశాలపై ఆధారపడాల్సి వస్తోందని ఆయన అన్నారు. దేశంలో కేవలం 30 శాతం మాత్రమే యూరియా ఉత్పత్తి అవుతుందని, మిగిలిన 70 శాతం ఇతర దేశాల నుంచి దిగుమతి అవుతుందని ఆయన వెల్లడించారు. ఈ ఏడాది రామగుండం, నాగార్జున వంటి ఎరువుల కర్మాగారాలు పనిచేయకపోవడంతో ఉత్పత్తి మరింత తగ్గిందని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రష్యా నుంచి రావలసిన యూరియా రాలేదని, యూరప్ నుండి రావాల్సిన యూరియా ఎర్ర సముద్రం ద్వారా రావాలి కానీ, యుద్ధం కారణంగా ఎర్ర సముద్రం వద్ద నౌకలను నిలిపివేశారని కేంద్ర అధికారులు తమకు చెప్పారని ఆయన వివరించారు. దీనివల్ల నౌకలు చుట్టూ తిరిగి రావాల్సి వస్తోందని, అందువల్ల రెండు మూడు నెలల పాటు– యూరియా రాక ఆలస్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ ఏడాది –టె–ండర్లు కూడా చాలా ఆలస్యమయ్యాయని, చైనా నుంచి ఒక్క బస్తా యూరియా కూడా రాలేదని అన్నారు. తెలంగాణకు 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా, కేవలం 7 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చిందని మంత్రి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న యూరియా మొత్తాన్ని ఈ నెలలోనే ఇవ్వాలని కేంద్ర మంత్రులను కలిసి కోరామని ఆయన చెప్పారు. ఇందుకు స్పందించిన కేంద్ర ప్రభుత్వం వారం రోజుల్లో 40 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. అలాగే, రాబోయే రబీ కాలానికి అవసరమైన యూరియాను కూడా ముందుగానే ఇవ్వాలని కోరామన్నారు. తెలంగాణలోని యూరియా కంపెనీలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరామని, తద్వారా రోజుకు 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు వచ్చే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. యూరియా కొరతను అధిగమించేందుకు నానో యూరియా లిక్విడ్ రూపంలో అందుబాటులోకి వచ్చిందని, ఇది సాధారణ యూరియా కంటే బాగా పనిచేస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భవిష్యత్తులో రైతులు నానో యూరియాను ప్రత్యామ్నాయంగా అలవాటు– చేసుకోవాలని ఆయన సూచించారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా పెద్ద ఎత్తున డ్రోన్‌లను కూడా సరఫరా చేయాలని చూస్తున్నామని, అంతేకాకుండా, సేంద్రీయ ఎరువులను ప్రోత్సహించి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.



# నిరుద్యోగులకు అండగా ఉంటా

- వారి సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తా
- ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబర్ 17 :** నిరుద్యోగ యువత కష్టాల్లో ఉన్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మేనిఫెస్టో ప్రకారం ఉద్యోగ అవకాశాలు భర్తీ చేయాలని అన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గన్ పార్క్ వద్ద ఉన్న అమరవీరుల స్తూపానికి రాజగోపాల్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్ గద్దె దించడంలో యువత పాత్ర కీలకమన్నారు. నిరుద్యోగులకు అండగా ఉంటామని అమరవీరుల సాక్షిగా చెప్తున్నానని, సిటీ– సెంట్రల్ లైబ్రరీ, అశోక్ నగర్ వస్తానని తమ నిరసనలకు మద్దతిస్తానని తెలియజేశారు. నిరుద్యోగుల సమస్యలను సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, తెలంగాణకు అన్యాయం జరగవద్దనే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.




# సరైన సమయంలో కేసీఆర్ జనంలోకి వస్తారు

- జనం కూడా కేసీఆర్ రాక కోసం ఎదురుచూస్తున్నారు
- రిజినల్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్‌లో మార్పు కుంభకోణం
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 17 :** జనాల్లోకి ఎప్పుడు రావాలో కేసీఆర్‌కు తెలుసని, సరైన సమయంలో ప్రజల్లోకి వస్తారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజలు కూడా కేసీఆర్ రాక కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక కోసం ఏడు సర్వేలు చేయించామని, ఆ సర్వేల్లో అన్నింటిలోనూ భారత రాష్ట్ర సమితి గెలుస్తుందని తేలిందన్నారు. కాంగ్రెస్ చేపట్టిన మూడు సర్వేలలోనూ మేమే గెలుస్తామని వెల్లడించారు. ట్రిపుల్ ఆర్ విషయంలో భారీ కుంభకోణం జరుగుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి బంధువుల కోసం దక్షిణ భాగంలో అలైన్‌మెంట్ మారుస్తున్నారని ఆరోపించారు. ఈ కుంభకోణంపై త్వరలో అన్ని వివరాలు బయట పెడతానని కేటీఆర్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గ్రూప్–1 అభ్యర్థులు సమావేశం కూడా పెట్టుకోలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని మండిపడ్డారు. "నాపై కోపంతో సిరిసిల్ల నేతన్నల పొట్ట కొట్టారు. చేనేత పరిశ్రమను అతలాకుతలం చేశారు. పార్టీ మార్చిన ఎమ్మెల్యేల పరిస్థితి కుడితిలో పడిన ఎలుకల్లా ఉంది. పాలన అద్భుతంగా ఉందనుకుంటే వెంటనే ఉప ఎన్నికలు పెట్టండి. ఉప ఎన్నికలు పెడితే పాలన ఎలా ఉందో తేలిపోతుంది. గ్రూప్–1 నియామక ప్రక్రియపై హైకోర్టు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పాలి. ఉద్యోగాల కోసం మంత్రి డబ్బులు అడిగారని అభ్యర్థులే చెబుతున్నారు. సమాధానం చెప్పాల్సింది పోయి మాపై ఉసిగొల్పితే ఎలా?" అని ప్రశ్నించారు. మంత్రులకు తెలియకుండా కాళేశ్వరం కేసును సీఎం సీబీఐకి అప్పగించారని విమర్శించారు. కాంగ్రెస్, భాజపా మధ్య ఎంత మంచి అవగాహన ఉందో తెలుస్తోందని అన్నారు. "రాష్ట్ర ప్రభుత్వంలో బంధుప్రీతి లేదని అంటున్నారు... అయితే సుజన్ రెడ్డి, అమిత్ రెడ్డిలకు వందల కోట్ల కాంట్రాక్టులు ఎలా వచ్చాయి?" అని ప్రశ్నించారు. కోర్టు తుది తీర్పు వచ్చేంతవరకు అజారుద్దీన్ ఎమ్మెల్సీ కాదని స్పష్టం చేశారు. "అజారుద్దీన్ క్రికెట్‌లో బాగా కట్‌లు కొట్టేవారు, ఇప్పుడు అజారుద్దీన్‌కే పెద్ద కట్ కొట్టారు. ప్రస్తుతం ఆయన త్రిశంకు స్వర్గంలో మిగిలిపోయారు" అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

# ఉత్తరాఖండ్ వర్షాలకు 15మంది మృత్యువాత

## 900మందిని కాపాడిన సహాయక సిబ్బంది

**డెహ్రాడూన్, సెప్టెంబర్ 17 :** ఉత్తరాఖండ్‌లో సోమవారం రాత్రి కురిసిన క్లౌడ్ బరస్ట్ భారీ వర్షాలకు 15 మంది మృతి చెందారు. డెహ్రాడూన్‌లో 13 మంది, పిథోరాఘర్, నైనిటాల్‌లో ఒక్కొక్కరు చొప్పున మొత్తం 15 మంది చనిపోయారని రాష్ట్ర అత్యవసర ఆపరేషన్ విభాగం బుధవారం తెలిపింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు కొండచరియలు విరిగిపడ్డాయి. వరదల వల్ల రోడ్లు, ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఈ వరదల్లో 16 మంది గల్లంతయ్యారని అధికారులు వెల్లడించారు. రెస్క్యూ ఆపరేషన్స్‌లో 900 మందిని కాపాడారు. ముగ్గురికి తీవ్ర గాయాలైతే వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. నదులు ప్రవాహంతో డెహ్రాడూన్‌లో ఇళ్లకి నీరు చేరి నివాసితులు ఎన్నో ఇబ్బందులుపడ్డారు. కాగా, మంగళవారం ప్రేమ్‌నగర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో కార్మికులను తీసుకెళుతున్న ట్రాక్టర్ ట్రాలీ టన్స్ నది మధ్యలో చిక్కుకుంది. నీటి ప్రవాహంతో కొందరు కార్మికులు గల్లంతయ్యారు. ఎనిమిది మంది మృతి చెందారు. వారిలో నలుగురు మహిళలున్నారు. ఆ ఎనిమిది మంది మృతదేహాలను పోలీసులు వెలికితీశారు.

# దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో అతి ప్రధాన ఘట్టం

- నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్
- భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ధి చెప్పాం
- తెలంగాణ విమోచన దినోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 17 :** నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం. పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకున్నాడు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఆర్టికల్ 370ని తొలగించి జమ్మూ కశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నాం. మనలో ఎన్ని విభేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాట. దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలంతా ఏకతాటిపైకి వస్తారు. ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నామని అన్నారు.

### ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు సత్తా చాటారు

ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు సత్తా చాటారు. ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబ సభ్యులను హతమార్చాం. పహల్గాంలో మతం పేరు అడిగి మరీ చంపిన వారికి బుద్ధి చెప్పాం. ఆపరేషన్ సిందూర్‌లో భారత శక్తి సామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసింది. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చాం. ఆపరేషన్ సిందూర్ ముగియలేదు ఇప్పుడు చిన్న 'పాజ్' మాత్రమే. ఇది కొనసాగుతుందని రాజ్‌నాథ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ విగ్రహానికి రాజ్‌నాథ్ సింగ్ నివాళులర్పించారు. పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు భారత్ ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని, ఆర్టికల్ 370 తొలగించి జమ్మూ కశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. మనలో ఎన్ని భేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాటని, దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలంతా ఒక్కతాటిపైకి వస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో భారత శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసిందని ప్రశంసించారు. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చామని గర్వంగా చెప్పారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉన్నదని తెలుసుకోవాలని, ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నామన్నారు. ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు పల్లెలపై పడి దోచుకున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాలపై పడి హత్యలు, అత్యాచారాలు చేశారన్నారు. కర్ణాటక, మహారాష్ట్రలో ముక్తి దినోత్సవాలు జరుపుకుంటే, ఇక్కడ ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. పేర్లు మార్చి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలు వేడుకలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. మజ్లిస్‌కు భయపడి చరిత్రను కనుమరుగుచేస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ ఆదేశాలతో విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహిస్తోందని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తెలిపారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వారిని కేంద్రం గుర్తించి గౌరవిస్తుందని చెప్పారు. నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు ఎంతో మంది ప్రాణాలు అర్పించారన్నారు. ఆపరేషన్ పోలోతో సర్దార్ వల్లభభాయ్ పటేల్ హైదరాబాద్‌కు విముక్తి కల్పించారని వివరించారు. నిజాం నిరంకుశ పాలన తలుచుకుంటే ప్రజల రక్తం మరుగుతుంది అని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఉర్దూను ప్రజలపై రుద్దేందుకు నిజాం ప్రయత్నించాడన్నారు. బలవంతపు మతమార్పిడులు చేశారని, మతం మారని వారికి ఎక్కువ పన్నులు వేసి ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. ఓటుబ్యాంకు రాజకీయాలతో రాష్ట్ర పాలకులు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటులో రాజ్‌నాథ్ సింగ్ ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు. అంతకుముందు అసెంబ్లీ ఎదుట ఉన్న పటేల్ విగ్రహానికి కేంద్రమంత్రులు నివాళి అర్పించారు.



## అంతర్జాతీయ స్థాయికి మన విద్యా విధానం సరితూగట్లేదు

- విద్యావిధానంలో సమూల మార్పులు
- పేదరిక నిర్మూల జరిగేలా ఉండాలి
- దేశానికి రోల్‌మోడల్‌గా తీర్చి దిద్దండి
- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచన

**హైదరాబాద్, సెప్టెంబర్17 :** రాష్ట్రంలో విద్యావిధానం ప్రక్షాళన చేయాలని నిర్ణయించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ నూతన విద్యా విధానంపై ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. "నూతన విద్యావిధానం వల్ల పేదరిక నిర్మూలన జరగాలి. అంతర్జాతీయ స్థాయికి మన విద్యా విధానం సరితూగట్లేదు. ఏటా 1.10 లక్షల మంది ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు వస్తున్నారు. వారిలో 15 శాతం మందికే ఉద్యోగాలు వస్తున్నాయి. విద్యాశాఖకు రూ.21 వేల కోట్లు కేటాయిస్తే.. 98 శాతం జీతాలకే పోతోంది. పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం. విద్యా విధానంలో మార్పులు తీసుకురావడమే నా ధ్యేయం. 73 లక్షల మంది యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే లక్ష్యం. దేశ విద్యా విధానాన్ని మార్చేలా తెలంగాణ విద్యావిధానం ఉండాలి. పాఠశాల విద్యలో లోపాలు ఉన్నాయి. విద్యపై తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం నుంచి మినహాయింపులు కోరాం. విద్యారంగం అభివృద్ధికి రాజకీయంగా వచ్చే ఇబ్బందులను ఎదుర్కోవడానికి సిద్ధం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## అమరుల ఆశయాలను కొనసాగిస్తున్నాం

### సిద్దిపేటలో జెండా ఎగురేసిన మంత్రి పొన్నం



**సిద్దిపేట, సెప్టెంబర్ 17 :** తెలంగాణ ఉద్యమం అనేది నీళ్ళు, నిధులు, నియామకాలు, ప్రత్యేక్య రాష్ట్రం కోసం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజల ఆకాంక్షలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ లో జాతీయ జెండాను పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. అనంతరం బైరాన్ పల్లి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. 1948 ఆగస్టు 27న వందలాది మంది అసువులు బాసిన అమరులకు నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు, తెలంగాణ అమరవీరులకు జోహార్లు అని అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజా పాలన దినోత్సవం గా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, సిపి అనురాధ, ఇతర అధికారులు పాల్గొన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విలీనం సందర్భంగా సిద్దిపేట జిల్లా వీర బైరాన్ పల్లి అమరవీరుల స్థూపం, చారిత్రాత్మక బురుజు వద్ద ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, డిసిపి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, పూజల హరికృష్ణ, ఇతర ముఖ్య నేతలతో కలిసి అమ- రవీరులకు నివాళులర్పించడం జరిగింది.



## తెలంగాణ పోరాటానికి చరిత్రలో ప్రత్యేకస్థానం

### విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పవన్ కళ్యాణ్

**అమరావతి, సెప్టెంబర్ 17 :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. భారత దేశం 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందినా.. ఆ ఫలాలు పొందటానికి తెలంగాణ ప్రజలకు మరో 13 నెలలు సమయంపట్టిందని గుర్తుచేశారు.. నిజాం నిరంకుశ పాలనపై భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో సాగిన పోలీస్ యాక్షన్ మూలంగా తెలంగాణకు స్వేచ్ఛ దక్కి విమోచన కలిగిందని చెప్పుకొచ్చారు. ఈ రోజు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు పవన్ కల్యాణ్... ఇక, నిజాం ఏలుబడిలో రజాకార్లు ఊళ్ల మీదపడి సాగించిన అకృత్యాల వల్ల ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండాపోయింది.. దానికి వ్యతిరేకంగా.. రజాకార్లపై రైతాంగం చేసిన సాయుధ పోరాటానికి చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు పవన్ కల్యాణ్.. రజాకార్లు చెలరేగిన తీరు, వారికి నాయకత్వం వహించిన కాసీమ్ రజ్వీ.. ఢిల్లీ ఎర్రకోటపై అసఫ్ జాహీ పతాకాన్ని ఎగురవేస్తానని విర్రవీగిన విధానం... వల్లభాయ్ పటేల్ ఏ విధంగా కట్టడి చేసింది.. ఈ తరానికి తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు.. నిజాం పాలనపై రైతులు, సామాన్య ప్రజలు చేసిన పోరాటం తాలూకు స్ఫూర్తి నేటి తరంలోనూ ఉందన్నారు. తెలంగాణ ప్రాంతం అభివృద్ధిలో మరింత ముం దుకు వెళ్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను అని పేర్కొన్నారు.

# తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ

- అదే పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ నియంతృత్వంపై పోరు
- తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఎగరేసిన కేటీఆర్



**హైదరాబాద్, సెప్టెంబర్ 17 :** తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా-పోరాటాల గడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను, ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దామని తెలిపారు. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్లాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... "కొందరు విమోచనం అని, మరికొందరు విలీనం అని, ఇంకొందరు విద్రోహం అని రకరకాలుగా అనవచ్చు గాక... కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని, వేలాది మంది అసువులు భాసించారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు తీసుకువచ్చిన అమరవీరుల త్యాగాలు మనందరికీ ఆదర్శం. వారందరికి బీఆర్ఎస్ తరఫున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరఫున శిరసు వంచి వినమ్రంగా నివాళులు అర్పిస్తున్నాం," అని కేటీఆర్ పేర్కొన్నారు. సాయుధ పోరాటం నుంచీ మొదలుపెడితే తొలి దశ తెలంగాణ ఉద్యమమైనా, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ ఉద్యమమైనా, ఇవాళ్టికి కూడా ఈ నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా వీటన్నింటికీ బీజం పడింది తెలంగాణ సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు, పోరాట స్ఫూర్తితో 'బండెను బండికట్టి' వంటి అద్భుతమైన కవితలు రచించారు. ఆ పెద్దల స్ఫూర్తితో, భవిష్యత్తులో కూడా ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని, కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా విద్యార్థి తమ్ముళ్లు, చెల్లెళ్లు పోరాడుతున్నారని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 పోస్టుల భర్తీలో పూర్తిగా విఫలమైందన్నారు. దిక్కుతోచక రౌండ్ టేబుల్ సమావేశం పెట్టుకుని, విద్యార్థులను అరెస్టు చేస్తున్న దుర్మార్గమైన వ్యవస్థ మన కళ్ల ముందే నడుస్తోందని అన్నారు. రైతులు ఇవాళ అల్లాడిపోతుంటే, వారిని పట్టించుకోకుండా ఒలింపిక్స్ గురించి మాట్లాడుతున్న నీతిమాలిన ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉందని విమర్శించారు. "ఇలాంటి నియంతృత్వ పోకడలను, ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం. కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దాం," అని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఒకరు విమోచనం, ఇంకొకరు విలీనం, మరొకరు విద్రోహం అంటారని కానీ రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామిక వ్యవస్థలోకి సమైక్యం చెందిన రోజు కావడంతో, దీన్ని జాతీయ సమైక్యతా దినోత్సవంగా పాటిస్తున్నామని తెలిపారు. "గతంలో ప్రభుత్వంలో ఉన్నప్పుడూ ఇదే విధంగా పిలిచాం. ఆ రోజు జెండా ఎగురవేశాం ఇవాళ కూడా జెండా ఎగురవేశాం. ఆనాటి పోరాట యోధుల త్యాగాల సాక్షిగా, తెలంగాణ బిడ్డలు మరోసారి పోరాటం చేయవలసిన అవసరం ఉంది," అని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు కె.ఇ.ఆర్ సురేష్ రెడ్డి, మధుసూధనాచారి, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి : కవిత

**హైదరాబాద్, సెప్టెంబర్ 17 :** తెలంగాణ చరిత్రను బిజెపి వక్రీకరిస్తోందని తెలంగాణ జాగృతి నేత కవిత మండిపడ్డారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో విలీన దినోత్సవంలో భాగంగా జాతీయ జెండాను కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విలీన దినోత్సవమేనని స్పష్టం చేశారు. ఫెడరల్ స్ఫూర్తికి ఎప్పటికీ బిజెపి వ్యతిరేకం కాదని, మతవిద్వేషాలను బిజెపి రెచ్చగొడుతోందని విమర్శించారు. తెలంగాణ విలీనంలో కాంగ్రెస్ చేసిందేమీ లేదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీపై ప్రేమ లేకపోతే దుష్ప్రచారం ఆపాలని బిజెపి నేతలకు చురకలంటించారు. కేంద్రానికి సీఎం రేవంత్ లేఖ రాయాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో విమోచన దినోత్సవాలు బిజెపి వాళ్లు చేశారా? అని ప్రశ్నించారు. తెలంగాణలో రెచ్చగొట్టడానికి బిజెపి వాళ్లు విమోచన దినోత్సవం జరుపుతున్నారని దుయ్యబట్టారు.

## ఆరోగ్యశ్రీని నిలిపి వేయడం తగదు

- పేదలకు వైద్యం ఆపడం సరికాదు
- ప్రైవేట్ ఆస్పత్రులకు మంత్రులు దామోదర, పొన్నం సూచన

**హైదరాబాద్, సెప్టెంబర్ 17 :** రాష్ట్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను యథాతథంగా కొనసాగించాలని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్‌ను తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కోరారు. గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పుడు ఎందుకు చేయాల్సి వస్తోందని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో నెలకు రూ.50కోట్లు కూడా రిలీజ్ అవ్వలేదు. మేం రూ.100 కోట్లు- ఇచ్చేందుకు అంగీకారం తెలిపాం. ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో లేకపోవడంతో మేం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు- చేసుకుంటున్నాం. ప్రజలకు ఆరోగ్య సేవలో ఎలాంటి అంతరాయం కలగదని దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆరోగ్య శ్రీ సేవలు పునరుద్ధరించాలని ప్రైవేటు- హాస్పిటల్ యాజమాన్యాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య శ్రీ నిలిపి వేయడం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ ఉచిత పరిమితి రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచడంతో పాటు ప్రైవేటు ఆసుపత్రులకు రూ.1,779 కోట్లు- చెల్లించినట్లు తెలిపారు. 2014-23 నవంబర్ వరకు సగటు-న నెలకు రూ.57 కోట్ల చెల్లించగా 2023 డిసెంబర్ నుంచి 2024 డిసెంబర్ వరకు సగటున రూ.75 కోట్లు- చెల్లించినట్లు- చెప్పారు. మంత్రి దామోదర రాజనర్సింహ ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపు లు జరుపుతున్నారని, ఇప్పటికే రూ.100 కోట్లు- విడుదల చేసినట్లు- చెప్పారు. పెండింగ్ డబ్బులు విడతల వారిగా చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినందున.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలని ప్రైవేటు హాస్పిటల్ యాజమాన్యా లను కోరారు.

## ఆర్టీసీలో డ్రైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్




**హైదరాబాద్, సెప్టెంబర్ 17 :** ఆర్టీసీలో డ్రైవర్లు, శ్రామిక్ పోస్టుల భర్తీకి తెలంగాణ పోలీసు నియామక మండలి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆర్టీసీలో 1000 డ్రైవర్, 743 శ్రామిక్ పోస్టులు భర్తీ చేయనున్నట్టు- నోటిఫి కేషన్‌లో పేర్కొన్నారు. అక్టోబరు 8 నుంచి 28 వరకు దరఖాస్తు గడువు తేదీగా నిర్ణయించారు. డ్రైవర్ పోస్టులకు 22 నుంచి 35ఏళు, శ్రామిక్ పోస్టులకు 18నుంచి 30ఏళ్ల వయసు వారు అర్హులని తెలిపింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరి వారికి 5 ఏళ్లు, ఎక్స్ సర్వీస్ మెన్ అయితే 3ఏళ్ల వయో పరిమితి సడలింపు ఉంటు-ందని బోర్డు తెలిపింది. స్కిల్ -టె-స్ట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు- పేర్కొంది.

## గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్

### ఇద్దరు మహిళా మావోయిస్టుల మృతి

**ముంబై, సెప్టెంబర్ 17 :** మహారాష్ట్రలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గడ్చిరోలి దండకారణ్యంలో భద్రత బలగాలు, నక్సల్స్ మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఇందులో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. ఎటపల్లి తాలూకాలో మోదస్కే గ్రామాన్ని ఆనుకుని ఉన్న అడవిలో మావోయిస్టుల గట్టా లాస్ సభ్యులు ఉన్నారనిపోలీసులకు సమాచారం అందింది.. అప్రమత్తమైన భద్రతబలగాలు, పోలీసులు కూంబింగ్ నిర్వహించాయి. గడ్చిరోలి పోలీసుల ప్రత్యేక యాంటీ-నక్సల్ కమాండో స్క్వాడ్ సీ60 ఐదు యూనిట్లతో పాటు-, అహేరి నుంచి సీఆర్పీఎఫ్ బృందం వెంటనే సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. ఈక్రమంలో మావోయిస్టులు వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈఘట నలో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. వారి వద్ద నుంచి ఆటోమేటిక్ ఏకే 47 రైఫిల్ సహా పెద్ద ఎత్తున ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈప్రాం తంలో నక్సల్ వ్యతిరేక కూంబింగ్ కార్యకలాపాలు ఇంకా కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.



## ఎందరో త్యాగాల ఫలితం తెలంగాణ

### ప్రజాపాలనలో జెండా ఎగురేసిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్యాపేట, సెప్టెంబర్17 :** సాయుధ పోరాటంలో ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి పాత్ర ఎనలేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అమరులు చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సాయుధ పోరాటం పాల్గొన్నారని గుర్తు చేశారు. ప్రజలందరికీ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ ఉద్యమాల చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటం గొప్పదని, తెలంగాణ చరిత్రకు శ్రీకారం చుట్టిన శుభదినమని, బానిసత్వ సంకెళ్లను తెంచడానికి అమరులైన వారికి నివాళులర్పి స్తున్నామని, నాటి సాయుధ పోరాట స్ఫూర్తితోనే ఇప్పుడు ప్రజాపాలన సాధించుకున్నామని, కష్టమో, నష్టమో ప్రజలతో పంచుకుంటున్నామన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా సూర్యాపేటలో మంత్రి జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనదన్నారు.రైతుల కోసం తీసుకొచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని, ఏ రాష్ట్రంలో చేయని విధంగా రైతులకు మేలు చేస్తున్నామని, ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయం రాజీ పడడంలేదని స్పష్టం చేశారు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, పారదర్శకంగా పోటీ- పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించామని, సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ధరణి అవకతవకలను భూభారతితో తో ఆధునీకరించామని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తీసుకొచ్చి సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. తమ పాలనలో తావులేదని, స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్ మోడల్‌గా ఉన్నామని తెలియజేశారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయం త్వరలో ముగిసిపోతుందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. దీనిపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని అన్నారు. సూర్యాపేటలో జరిగిన ప్రజా పాలన వేడుకల్లో ఆయన మాట్లాడారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయం స్పీకర్ పరిధిలో ఉందన్నారు. అఫిడవిట్లలో ఎమ్మెల్యేలు అన్ని విషయాలూ వెల్లడించారని చెప్పారు. టీజీపీఎస్సీ చిత్తశుద్ధితో ముందుకెళ్తోందన్న ఆయన.. గ్రూప్ 1 పరీక్షల్లో ఎలాంటి అక్రమాలు జరగలేదని పునరుద్ఘాటించారు. ఉద్యోగాలు సాధించిన ప్రతిభావంతులపై నిందలు వేయడం అన్యాయమన్నారు.

# గవర్నర్ వ్యవస్థ రద్దు చేయడం మేలు!



ఇటీవల సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో గవర్నర్ల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. వారు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని పలు రాష్ట్రాల సీఎంలు కూడా అభ్యంతరాలు తెలిపారు. అలాంటి ఉదాహరణలు మన కళ్ల ముందే అనేకంగా ఉన్నాయి. ఇవన్నీ కూడా కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువగా జరిగాయి. కేరళలో నంబూద్రిపాద్ ప్రభుత్వ రద్దుతో ప్రారంభమైన రగడ వివిధ రూపాల్లో కొనసాగుతోంది. మొన్నటికి మొన్న తమిళనాడు గవర్నర్ రవి తీరుతో పరాకాష్టకు చేరి, సుప్రీంకోర్టు మందలించే వరకు వెళ్లింది. ఈ క్రమంలో దేశానికి భారంగా మారిన ఈ వ్యవస్థను రద్దు చేసుకోవడం మంచిదే. మారుతున్న కాలం, అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగ సవరణలు చేసుకుంటున్న మనం, ఇప్పుడు గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ఉత్తమం. తద్వారా ఖజానాపై భారం కూడా తగ్గుతుంది. అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా రాజకీయాలు చేస్తున్న తీరు, వ్యవస్థను నిర్వీర్యం చేసేలా ఉంది. పశ్చిమ బెంగాల్లో తీవ్ర వివాదానికి గురైన ధన్‌కడ్ ఉపరాష్ట్రపతిగా ప్రమోట్ అయ్యారు. ఇప్పుడాయన రాజీనామా కూడా చేశారు. గతంలో తెలంగాణ గవర్నర్ తమిళిసై కూడా రాజకీయాలతో కాలం గడిపారు. కేరళ గవర్నర్ అరీఫ్ మహ్మద్ స్థితి కూడా ఇలాగే ఉండేది. కేరళలో నంబూద్రిపాద్ సీఎంగా ఉన్న కాలం నుంచి అనేక రాష్ట్రాల్లో గవర్నర్ వ్యవస్థను కాంగ్రెస్ భ్రష్టుపట్టించింది.

ఉత్తరప్రదేశ్‌లో గతంలో జగదాంబికాపాల్‌ను సీఎం కుర్చీలో కూర్చునేలా చేసినది కాంగ్రెస్ ప్రభుత్వమే. ఉమ్మడి ఏపీలో గవర్నర్ రామ్‌లాల్ ఆనాటి సీఎం ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి తీవ్ర విమర్శలకు లోనయ్యారు. నాదెండ్ల భాస్కరరావును సీఎం చేయడం కోసం గవర్నర్ రామ్‌లాల్ వ్యవహరించిన తీరు విస్మరణీయం కాదు. అన్యాయంగా ఎన్టీఆర్‌ను పదవీచ్యుతుడిని చేస్తే, కమ్యూనిస్టులు వందిమాగధుల్లా వ్యవహరించారు. బాబును భుజానికెత్తుకున్నారు. ఆనాటి గవర్నర్ కృష్ణకాంత్ తీరును ఎందుకు ఎవ్వరూ తప్పుపట్టలేకపోయారో తెలియదు. కనీసం పశ్చాత్తాపం కూడా ప్రకటించలేదు. ఎందుకు ఎన్టీఆర్‌ను తొలగించారో, చంద్రబాబును ఎందుకు సీఎం చేశారో, అందుకు కమ్యూనిస్టులు ఎందుకు వత్తాసు పలికారో చెప్పాలి. విలువలు మరిచిన నాయకులు ఇప్పుడు విలువల గురించి మాట్లాడటం విడ్డూరం. ప్రధానంగా బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉండటం, రాజకీయ నేపథ్యం ఉన్నవారు గవర్నర్లుగా నియమితులవడం వివాదాలకు దారితీస్తోంది. అయితే ఇది కాంగ్రెస్ హయాంలోనే ప్రారంభమైంది. గవర్నర్ వ్యవస్థను భ్రష్టుపట్టించిన పార్టీ కాంగ్రెస్. ఇప్పుడు అదే బాటలో బీజేపీ కూడా సాగుతోంది. ఈ నేపథ్యంలో పలువురు నేతలు గవర్నర్ వ్యవస్థపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దానిని తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. సుప్రీంకోర్టు కూడా బిల్లుల ఆమోదంలో గవర్నర్ల పాత్రపై అసంతృప్తి వ్యక్తం చేసింది. బిల్లులను ఆలస్యం చేయడం, అడ్డుకోవడం సరికాదని వ్యాఖ్యానించింది.

నిజానికి దివంగత సీఎం ఎన్టీఆర్ అప్పట్లోనే గవర్నర్ వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించారు. రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నేటికీ అదే పరిస్థితి కొనసాగుతోంది. ఈ సందర్భంలో మోడీ ప్రభుత్వం కూడా రాజకీయ సంస్కరణలపైనా దృష్టి పెట్టాలి. ముఖ్యంగా గవర్నర్ వ్యవస్థపై పునర్విచారణ అవసరం. ఈ వ్యవస్థ దేశానికి ఆర్థిక భారంగా మారింది. ప్రజల సొమ్ముతో ఈ వ్యవస్థ వల్ల ఏటా వందల కోట్ల రూపాయల వ్యయం జరుగుతోంది ు జీతాలు, ప్రయాణాలు, ఇతర ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయి. అదీ కాక రాజ్‌భవన్లు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారుతున్నాయి. పదవులు దక్కని వారు గవర్నర్లుగా మారుతున్నారు. అందువల్ల తక్షణమే గవర్నర్ వ్యవస్థను రద్దు చేస్తే దేశానికి, ఆర్థిక రంగానికి మేలు చేసినవారవుతారు. గవర్నర్ వ్యవస్థను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరం చేసిన విధానాలు అందరికీ తెలిసిందే. ఇటీవల జరిగిన ఘటనలు కూడా గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేస్తున్నాయి. ఇన్నాళ్లూ కాంగ్రెస్ పార్టీ గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగం చేసింది. రాజ్‌భవన్లను ఆయా రాష్ట్రాల్లో తమ పార్టీ కార్యాలయాల్లా వాడుకుంది. అలాంటి పార్టీ ఇప్పుడు విలువలు, రాజ్యాంగం గురించి మాట్లాడటం అంతగా నమ్మదగినది కాదు. వ్యవస్థలను నిర్వీర్యం చేసి, రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన పార్టీలుగా చరిత్రలో నిలిచిపోయింది.

ఇది చేసిన పాపాలకు ఎంతసార్లు పునరావృతం చేసినా పరిహారం జరగదు. మోడీ నేతృత్వంలోని బీజేపీ కూడా అదే దారిలో నడుస్తోంది. రాష్ట్రాల్లో పట్టుకోసం గవర్నర్లను రాజకీయంగా వాడుకుంటోంది. అలాంటి పరిస్థితుల్లో, ఒక పక్కా వ్యవస్థను నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది. రాజ్యాంగంలో మార్పులు చేసుకొని కోర్టుల ప్రమేయం లేకుండా వ్యవస్థ నడవాలి. అధికార సాధనే లక్ష్యంగా, ప్రజల బాగోగులు పట్టని పార్టీలు అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం నిర్వీర్యం అవుతుంది. కేంద్రానికి, రాష్ట్రాలకు మధ్య సంబంధాలను మెరుగుపరచాల్సిన గవర్నర్ వ్యవస్థను పాలక పార్టీలు స్వార్థానికి బలి చేశాయి. గతంలో మణిపూర్, గోవా, మేఘాలయల్లో అధిక సీట్లు పొందిన పార్టీలను పక్కన పెట్టి బీజేపీ అధికారం చేజిక్కించుకున్న తీరు అందరికీ తెలుసు. ఇప్పుడు అదే విధానం అమలు చేయాలని కోరే వారు గతంలో ఎలా నడిచారో కూడా గుర్తించాలి. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్ అనుసరించిన విధానాలనే పాటిస్తున్నారు. అవసరాన్ని బట్టి తాబేదారులను గవర్నర్లుగా నియమిస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో మంత్రులు, ముఖ్యమంత్రులుగా పనిచేసినవారిని గవర్నర్లుగా నియమించి రాజకీయ ప్రయోజనాలు పొందారు. ఇప్పుడు అదే జరుగుతోంది. ఇదంతా ఒక వ్యవస్థలోని లోపం. దీని మీద చర్చించాలి. రాజ్యాంగంలో మార్పులు చేయాలి. మొత్తంగా ఆరోవేలుగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ఒక్కటే దీర్ఘకాలిక పరిష్కారం కావచ్చు. ప్రజలకూ గవర్నర్ వ్యవస్థ అవసరం లేదన్న విషయం స్పష్టమవుతోంది. ఉన్నా ఒక్కటే, లేకున్నా ఒక్కటే అనిపిస్తోంది.

## మధ్యతరగతికి ఉపశమనం కల్పించేలా

# జీఎస్టీ సంస్కరణలు

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**విశాఖపట్నం:** దేశంలోని 140 కోట్ల మందికి వర్తించే జీఎస్టీపై పెద్ద నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈనెల 22 నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. విశాఖపట్నంలోని మధు-రవాడలో జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. "ఇప్పటికే అనేక రంగాల్లో జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయి. నాలుగు శ్లాబ్‌ల నుంచి రెండు శ్లాబ్‌లకు తగ్గించాం. 12 శాతంలో ఉండే వస్తువులు దాదాపు 99 శాతం 5 శాతం శ్లాబ్ పరిధిలోకి తీసుకొచ్చాం. 28 శాతం శ్లాబ్‌లో ఉండే సిమెంట్ సహా 90 శాతం వస్తువులు 18 శాతం శ్లాబ్ పరిధిలోకి తెచ్చాం. 2017కు ముందు 17 రకాల పన్నులు ఉండేవి.. వాటిపై 8 సెస్సులు కూడా ఉండేవి. ఉదాహరణకు 2017కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేది.




అన్నింటినీ కలిపి దేశవ్యాప్తంగా ఒకే పన్ను.. నాలుగు శ్లాబ్‌ల రూపంలో తీసుకొచ్చిందే జీఎస్టీ. 2017-18 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ద్వారా రూ.7.19లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం లభించింది. ప్రజలపై భారం తగ్గించేందుకే జీఎస్టీ తీసుకొచ్చాం. పాలు, పెరుగు సహా పలు నిత్యావసరాలను 5 శాతం శ్లాబ్ నుంచి సున్నా శాతానికి తీసుకొచ్చాం. మధ్యతరగతికి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నాం. కారు, ఫ్రిజ్, ఏసీని 28 శాతం నుంచి 18 శాతానికి తీసుకొచ్చాం. ఆత్మనిర్భర్ భారత్‌కు జీఎస్టీ నూతన సంస్కరణలు పెద్ద ఊతం. మహిళల ఆరోగ్యం కోసం శానిటరీ న్యాప్‌కిన్స్‌పై పన్నును సున్నా చేశాం. యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉన్న వస్తువులను ఇప్పుడు 5 శాతానికి తెచ్చాం. సరళతరమైన పన్ను విధానాన్ని తీసుకురాలేని వాళ్లు ఇప్పుడు విమర్శలు చేస్తారా? గతంలో 65 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు ఉండేవాళ్లు. ఈ 8 ఏళ్లలో ఆ సంఖ్య 1.51 కోట్లకు చేరింది." అని నిర్మలా సీతారామన్ వివరించారు.

## నౌకల ఉపయోగానికి

# నయారాకు పరిమిత అనుమతులు

**న్యూఢిల్లీ :** ఐరోపా సమాఖ్య ఆంక్షలను ఎదుర్కొంటున్న ఇంధన సంస్థ నయారా ఎనర్జీకి భారత ప్రభుత్వం నుంచి ఊరట లభించింది. దేశీయంగా పెట్రోల్, డీజిల్‌ను తీరప్రాంతాలకు సరఫరా చేయడానికి వీలుగా నాలుగు విదేశీ పతాకాలున్న నౌకలను వినియోగించుకొనేందుకు అనుమతులు మంజూరు చేసింది. కాకపోతే రష్యాయేతర దేశాలతో వ్యాపారానికి మాత్రం బ్యాంకింగ్ మార్గాలు లేక ఈ సంస్థ ఇంకా ఇబ్బందుల్లోనే ఉంది. విదేశీ పతాకాలతో నిర్వహిస్తున్న నాలుగు నౌకలను వినియోగించుకోవడానికి ది డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ అనుమతులు జారీ చేసింది. నయారా ఉత్పత్తి చేసిన చమురును తీరప్రాంతాలకు తరలించడానికి వీటిని వాడుకోవచ్చు. డాలర్ ట్రేడింగ్‌తో ఎదుర్కొంటున్న సమస్యల నుంచి ఉపశమనం కల్పించేందుకు ప్రభుత్వం ఈ చర్యలు తీసుకొంది. భారత్ వినియోగించే దానిలో 8% ఇంధనం నయారా ఎనర్జీ గుజరాత్‌లోని వడినార్ రిఫైనరీలో ఉత్పత్తి అవుతుంది. దీనిని ఆ రాష్ట్రం నుంచి పశ్చిమ తీరంలోని కీలక ఇంధన హబ్‌లకు, తూర్పు వైపు ఆంధ్రప్రదేశ్, ఒడిశా వరకు తరలిస్తుంటారు. అయితే జులైలో ఐరోపా సమాఖ్య నయారాపై ఆంక్షలు విధించింది. దీంతో నౌకల యజమానులు వీటికి భయపడి వడినార్ రిఫైనరీ నుంచి చమురు తీసుకెళ్లేందుకు ముందుకు రాలేదు. దీంతోపాటు ఇక్కడి నుంచి రవాణా చేస్తే వారికి బీమా కవరేజీ కూడా అందడంలేదు. ఇక ఈ సంస్థ నుంచి విదేశాలకు ఎగుమతులు కూడా నిలిచిపోయాయి.



బ్యాంకుల నుంచి చెల్లింపులకు సంబంధించిన సమస్యలే దీనికి కారణంగా నిలిచాయి. ఫలితంగా ఈ సంస్థ రష్యా నుంచి తప్పితే.. ఇరాక్, సౌదీ నుంచి చమురు కొనుగోలు కూడా చేయలేని పరిస్థితి నెలకొంది. ఇక దేశీయంగా సరఫరా చేయడానికి దీనికి నౌకలే ఆధారం. సొంతంగా పైప్‌లైన్ లేదు. హెచ్‌పీసీఎల్ సంస్థ తన సొంత రిఫైనరీల్లో ఉత్పత్తి అయ్యేదానికంటే అధికంగా రిటైల్ ఔట్‌లెట్లలో విక్రయిస్తుంది. ఈ క్రమంలో దానికి అవసరమైన అదనపు ఇంధనం నయారా నుంచే కొనుగోలు చేస్తుంది. ఈ నేపథ్యంలో ది డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ నాలుగు విదేశీ పతాక నౌకలను వాడుకోవడానికి దీనికి అనుమతి మంజూరు చేసింది.




# అక్రమసంబంధం కోసమే సుఫారీ పేరుతో జైలుకు...?

### విలేకరుల సమావేశంలో న్యాయం చేయాలని వేడుకున్న మాజీ సర్పంచ్

**ఖమ్మం :** వివాహేతర సంబంధం కోసమే అడ్డు తొలగించుకునేందుకు సుఫారీ సృష్టించి అక్రమ కేసు పెట్టించి జైలుకు పంపారని ముదిగొండ మండలం సువర్ణపురానికి చెందిన తోట మౌనిక ఆరోపించింది. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తోట మౌనిక తన తండ్రితో కలిసి మాట్లాడుతూ, ముదిగొండ మండలం సువర్ణ పురం గ్రామానికి చెందిన తోట ధర్మారావుతో 15 సంవత్సరముల క్రితం వివాహం జరిగి ఇద్దరు కుమారులని తెలిపింది. మొదటి నుండి తన భర్త అనుమానం వ్యక్తం చేసేవాడని ఎవరితో మాట్లాడిన అక్రమ సంబంధం అంతకట్టేవాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఇంటి చుట్టూ కూడా సీసీ కెమెరాలను ఏర్పాటుచేశాడని పేర్కొంది. అదే గ్రామానికి చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని తనను వేధిస్తున్నాడని తెలిపింది. తనను అడ్డు తొలగించుకునేందుకు వేరే వ్యక్తితో అక్రమ సంబంధం సృష్టించి సుపారి మర్డర్ ప్లాన్ చేసుకొని, ఇటు మా తల్లిగారి ఊరు, అటు అత్తగారు ఊరు కాకుండా ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్లో ఎంక్వైరీ పేరుతో పిలిపించి తనకు తెలియకుండానే జైలుకు పంపారని ఆరోపించింది. జైలు నుండి వచ్చిన తర్వాత ఇంటికి, తన ఫోనుకు ఉన్న సీసీటీవీ అనుసంధానం వలన వారి అక్రమ సంబంధం బయటపడిందని తెలిపింది. ఇట్టి విషయమై ముదిగొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని తెలిపింది తనతో వివాహం జరిగి వేరే మహిళలతో అక్రమ సంబంధం, తన పెద్ద కుమారుడిని చూడనీయకుండా వేదనకు గురి చేస్తున్నాడని ఆరోపించింది. తనకు జరిగిన అన్యాయాన్ని పోలీసు అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి న్యాయం చేయాలని వేడుకుంది.

# నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న టిప్పర్
- ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే మృతి

**నెల్లూరు, సెప్టెంబర్ 17 :** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సంగం మండలం పెరమన వద్ద జాతీయ రహదారిపై కారును టిప్పర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో చిన్నారి సహా ఏడుగురు మృతిచెందారు. రాంగ్ రూట్‌లో టిప్పర్ వేగంగా వచ్చి కారును ఢీకొట్టి కొద్దిదూరం లాక్కెళ్లింది. టిప్పర్ కిందకు కారు వెళ్లడంతో అందులోని మృతదేహాలు నుజ్జునుజ్జయ్యాయి. కారు నెల్లూరు నుంచి కడప వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు, స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. నెల్లూరు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. సంగం మండలం పెరమన వద్ద ముంబై జాతీయ రహదారిపై ఈఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొచ్చిన ఇసుక టిప్పర్ రాంగ్ రూట్‌లో వెళ్లి కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. కారును ఢీకొట్టి ఆపై కొంత దూరం వరకు టిప్పర్ లాక్కెళ్లింది. దీంతో కారు పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది.




మృతుల్లో నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలు, ఒక పాప ఉన్నట్లు- తెలుస్తోంది. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కారు తాళ్లూరు రాధా పేరుపై రిజిస్ట్రేషన్ అయినట్లు- పోలీసులు గుర్తించారు. మృతులు నెల్లూరు జిల్లా కేంద్రంలోని ముత్తుకూరు గేటు- సమీపంలో గుర్రంవారివీధికి చెందినవారిగా తెలుస్తోంది. మృతుల్లో శేషం శేర(42), శేషం బాలవెంగ(40), తాళ్లూరి రాధా(38), తాళ్లూరి శ్రీనివాసులు (42), తెల్లగుండ్ల లక్ష్మి(40), తెల్లగుండ్ల శ్రీనివాసులు ఉన్నారు. కాగా.. డ్రైవర్ పేరు తెలియాల్సి ఉంది. ఆత్మకూరులో ఒకరిని పరామర్శించేందుకు ప్రభుత్వ వైద్యశాల వద్దకు వెళుతూ ఉండగా ఈ ప్రమాదం జరిగినట్టు- సమాచారం. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.




# బిహార్ ఎన్నికల వేళ..


### ఈసీ కీలక నిర్ణయం

**ఢిల్లీ:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఈవీఎంల బ్యాలెట్ పేపర్లపై అభ్యర్థుల పేర్లు, గుర్తులతో పాటు కలర్ ఫొటోలను ఏర్పాటు చేయనుంది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే ఈ కొత్త నిబంధన అమలు చేయనున్నట్లు తెలిపింది. ఈవీఎం బ్యాలెట్ పేపర్ల రూపకల్పన, ముద్రణ మార్గదర్శకాలను బుధవారం ఎన్నికల సంఘం సవరించింది. ఇకనుంచి కొత్త బ్యాలెట్ పేపర్లపై అభ్యర్థుల కలర్ ఫొటోలు దర్శనమివ్వనున్నాయి. ఓటర్లు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసేందుకు కేటాయించిన స్థలంలో మూడొంతుల వరకు అభ్యర్థి ముఖాన్ని ముద్రించనున్నారు. ఎన్నికల ప్రక్రియలో ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం లేకుండా గత ఆరు నెలల కాలంలో తీసుకువచ్చిన 28 మార్పుల్లో తాజా నిర్ణయం కూడా భాగమని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే అభ్యర్థుల సీరియల్ నంబర్లను 30 ఫాంట్ సైజ్‌తో బోల్డ్‌లో ముద్రించనున్నారు. అభ్యర్థుల పేర్లు, నోటా ఆప్షన్‌ను కూడా అదే నిబంధన వర్తించనుంది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపడుతోన్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది చివర్లో బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. 243 స్థానాలకు ఓటింగ్ జరగనుంది. దాంతో ప్రస్తుతం అక్కడి రాజకీయాలు వేడెక్కాయి.

# 21న పిత్ప అమావాస్యరోజు సూర్య గ్రహణం

### భారత్‌లో కనిపించదని పండితుల వెల్లడి

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 17 :** ఒక సంవత్సరంలో సూర్యగ్రహణం, చంద్ర గ్రహణం రావడం అనేది సహజం. అయితే ఇప్పటికే రెండు చందగ్రహణాలు ఏర్పడగా, ఒక సూర్యగ్రహణం ఏర్పడింది. అలాగే సెప్టెంబర్ 21న రెడో సూర్యగ్రహణం ఏర్పడనుంది. ఇక గ్రహణం ప్రతి దానిపై ప్రభావం చూపిస్తుంది. అందుకే ఈ సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలంటారు. అయితే ఈ నెల 21న ఏర్పడే సూర్య గ్రహణం 12 రాశుల పై తన ప్రభావం చూపుతుందని అంటున్నారు. జ్యోతిష్యశాస్త్రం ప్రకారం ఈ సంవత్సరం రెండవ, చివరి సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 ఆదివారం రోజున ఏర్పడనుంది. అయితే ఈ గ్రహణం భారతదేశంలో కనిపించదు. కాబట్టి దీని ప్రభావం మన దేశంపై ఉండదు. కానీ ఇది 12 రాశులను మాత్రం తప్పకుండా ప్రభావితం చేస్తుందని చెబుతున్నారు పండితులు. ముఖ్యంగా కొన్ని రాశుల వారికి సూర్యగ్రహం అదృష్టాన్ని తీసుకొస్తుందంట. జ్యోతిష్యశాస్త్రం ప్రకారం ఈ సంవత్సరం రెండవ, చివరి సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 ఆదివారం రోజున ఏర్పడనుంది. మహాలయ అమావాస్య, పిత్ప అమావాస్య రోజున రెండో సూర్య గ్రహణం ఏర్పడనుంది. ఇది రాత్రి 11గంటలకు ప్రారంభమైన, తెల్ల వారుజామున 3 : 24 గంటలకు ముగుస్తుంది. ఈ సూర్యగ్రహణం కన్యారాశిలో ఏర్పడగా, ఆ సమయంలో శని తిరోగమనంలో ఉంటాడు. దీని వలన మూడు రాశుల వారికి కోట్లలో సంపద రావడం ఖాయం అంటున్నారు పండితులు. సింహరాశి వారికి సూర్యగ్రహణం వలన అదృష్టం కలిసి వస్తుంది. వీరి సంపద రెట్టింపు అయ్యే ఛాన్స్ ఎక్కువగా



ఉంది. ఊహించని స్థాయిలో డబ్బులు సంపాదిస్తారు. ఆర్థికంగా కలిసి రావడంతో వీరి ఆనందానికి అవధులు ఉండవు. ఏ పని చేసినా కలిసి వస్తుంది. ఈ రాశి వారికి ఈ సమయంలో పట్టిందల్లా బంగారమే కానున్నది. కుంభ రాశి వారికి చాలా అద్భుతంగా ఉండబోతుంది. ఆర్థికంగా, ఆరోగ్యపరంగా బాగుంటు-ంది. ఉద్యోగంలో ఉన్న వారికి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి. ఇంటా బయట సానుకూల ప్రభావం ఉంటుంది. ఆకస్మిక ధనలాభం కలుగుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగం వస్తుంది. చాలా ఆనందంగా గడుపుతారు. తుల రాశి వారికి సూర్యగ్రహణం ప్రభావంతో చాలా బాగుటుంది.



## కలెక్టరేట్‌లో విరాట్ విశ్వకర్మ జయంతి

**మేడ్చల్, నేడు బ్యూరో:** జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో , జిల్లా కలెక్టరేట్ లో ఉదయం 11గంటలకు విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవము (జయంతి) వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ టి. ఝాన్సీరాణి జ్యోతి ప్రజ్వలన చేసి, విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా, ఝాన్సీరాణి మాట్లాడుతూ, విశ్వకర్మ మహర్షి దేవతల దివ్య శిల్పి అని, శిల్పకళా నిపుణుడని, లోక నిర్మాణ కర్తగా ప్రసిద్ధి పొందారన్నారు. పురాణాల ప్రకారం విశ్వకర్మ దేవాలయాలు, యంత్రాలు, ఆయుధాలు, భవనాలు నిర్మించారనీ, విశ్వకర్మ జయంతి రోజు ముఖ్యంగా శిల్పులు, వడ్రంగులు, ఇంజనీర్లు, కార్మికులు, యంత్రాంగ నిపుణులు తమ పనిముట్లకు పూజలు నిర్వహించి పండుగ చేసుకుంటారన్నారు. ఈ పండుగ కృషి, శ్రమ, సృజనాత్మకతకు ప్రతిక అని ఆమె పేర్కొన్నారు. ఈ విశ్వకర్మ జయంతి సందర్భంలో మనమందరం శ్రమను గౌరవిద్దామన్నారు. ప్రతి వృత్తిని సమానంగా చూడాలని, సృజనాత్మకతతో సమాజానికి మేలు చేయాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ యం.సాంబశివ రావు, జిల్లా డీ.ఈ.వో విజయ కుమారి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కాంతమ్మ , జిల్లా పౌర సంభందాల శాఖ అధికారి స్వర్ణలత, జిల్లా ఉపాధి కల్పనా శాఖ అధికారి రాధిక, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎల్.రామ్మోహన్, బీ.సీ.వెల్ఫేర్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## పోషణ మాసోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్

**మేడ్చల్, నేడు బ్యూరో:** జాతీయ 8వ పోషణ మాసం సందర్భంగా మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో బుధవారం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని శారద, జిల్లా మైనార్టీ ఆఫీసర్ కాంతమ్మ, డి.ఆర్.డి.ఏ – పీ.డీ సాంబశివరావు, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాలోని 793 అంగన్వాడీలలో ప్రతి రోజు షెడ్యూల్ ప్రకారం సామాజిక వేడుకలు, మహిళా సంఘాల గ్రూపులతో మీటింగ్స్, స్కూల్స్ లో సమావేశాలు, రక్తహీనత గల పిల్లలను, మహిళలను గుర్తించడం, వారికి అవగాహన కల్పించడం లాంటి చర్యలు చేపట్టనున్నారు.



## వరదల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

### బిబి ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

**నిర్మల్, నేడు బ్యూరో :** ఇటీవలి భారీ వర్షాలు, వరదల కారణంగా పంటలు దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య స్పష్టం చేశారు. నిర్మల్ జిల్లా సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో తెగిపోయిన పెద్ద చెరువు కట్టను బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి పరిశీలించారు. రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాగు ప్రవాహాలను దాటి చెరువు గట్టుకు చేరుకున్న చైర్మన్, కలెక్టర్ పంట నష్టంపై పరిశీలన జరిపారు. రైతుల బాధలు విన్న అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంట నష్టానికి సంబంధించిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. అదేవిధంగా వరద ప్రవాహానికి దెబ్బతిన్న రహదారులను కూడా మరమ్మతు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు నష్టపోయిన సుమారు 300 ఎకరాల పంటకు సంబంధించిన నివేదికను వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ చెరువుగట్టుకు మరమ్మత్తులు తక్షణమే చేపడతామని తెలిపారు. రహదారి పునరుద్ధరణ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వీలైనంత త్వరగా పంట నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

### జాతీయ జెండాను ఎగరవేసిన ప్రత్యేక అధికారి పంకజ

**బోడుప్పల్, నేడు న్యూస్:** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బోడుప్పల్ నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక అధికారి పంకజ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం నగరపాలక సంస్థ సిబ్బందితో స్వచ్ఛహి సేవ ప్రమాణ స్వీకారం చేయించి, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమములో ప్రత్యేక అధికారి ఎస్. పంకజ, కమిషనర్ ఎ. శైలజా, అసిస్టెంట్ కమీషనర్ శ్యామ్ సుందర్ రావు, మేనేజర్ ప్రవీణ్ కుమార్, అధికారులు, వార్డ్ ఆఫీసర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ప్రజాపాలన దినోత్సవం

- జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ మను చౌదరి.. వందన సమర్పణ
- ప్రజలకు సేవలు అందించడంలో ముందుండాలని సూచన
- పాల్గొన్న జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు



**మేడ్చల్, నేడు బ్యూరో :** ప్రభుత్వ ఉద్యోగులు తమ గౌరవాన్ని కాపాడుకుంటూనే ప్రజలకు సేవలు అందించాలని మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. మేడ్చల్ – మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ లో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలో కలెక్టర్ జాతీయ పతాకాన్నీ ఆవిష్కరించి, వందనం సమర్పించారు. పోలీస్ గౌరవ వందనాలు స్వీకరించారు. మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ, అందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, ప్రభుత్వ ఉద్యోగలు తమ విధి నిర్వహణలో భాగంగా, ప్రజలకు తాము చేయగలిగినంత సేవలు అందించాలని సూచించారు. నీతి నిజాయితీగా తమ విధులు నిర్వహిస్తూ, తమ గౌరవాన్ని కూడా కాపాడుకోవాలన్నారు. అనంతరం ఉత్సవంలో తెలంగాణ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో మేడ్చల్ డీ.సి.పీ కోటి రెడ్డి, అదనపు కలెక్టర్లు రాధికా గుప్త, విజయేందర్ రెడ్డి, డి.ఆర్.వో హరిప్రియ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింహాలు, జిల్లా గ్రంథాలయ సంస్థ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీఏ కమిటీ మెంబర్ బీమిడి జైపాల్ రెడ్డి, జిల్లా డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, డి.ఇ.ఓ విజయకుమారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంమోహన్, మైనార్టీ ఆఫీసర్ కాంతమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పరకాల గడ్డ చారిత్రక ప్రాధాన్యత గల ప్రాంతం అమరుల త్యాగం మరువలేనిది

**పరకాల, నేడు న్యూస్ :** పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, పరకాల పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మెల్యే రేవురిప్రకాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల త్యాగఫలం.. రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన తెలంగాణ..సెప్టెంబర్ 17 శుభదినం రోజున జరుపుకుంటున్న "ప్రజా పాలన దినోత్సవం" శుభాకాంక్షలు తెలియజేశారు. అప్పటి ప్రధానమంత్రి, జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలో అప్పటి హోంమంత్రి.సర్దార్ వల్లభాయ్ పటేల్ అధ్యక్షతన నిజాం పాలనపై, రజాకర్ల దురాగతాలపై సైనిక చర్యగా జరిపి, యుద్ధంలో నిజాం ను ఓడించి తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛ స్వాతంత్రాలు కల్పించారని అన్నారు.పరకాల గడ్డ చారిత్రక ప్రాధాన్యత గల ప్రాంతం,అమరుల త్యాగం మరువలేనిది అని,పరకాల అమరుల చరిత్ర ద్వారా భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది అన్నారు.అదేవిధంగా పోరాడి తెచ్చుకున్న తెలంగాణ లో తెలంగాణ ప్రజలు నయా నిజాం (కేసీఆర్) నిరంకుశ పాలనను అంతమెందించి, ప్రజా పాలన తీసుకువచ్చిన సందర్భంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నట్లు తెలిపారు.రైతులు,మహిళలు,యువకుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదలకు సన్నబియ్యం, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు



పెట్రోల్ బంకులు, క్యాంటీన్లు, బస్సులు, సోలార్ పవర్ ప్లాంట్లు, వడ్డీ లేని రుణాలు, అర్హులైన అందరికీ రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నారాయణ తాసిల్దార్ విజయలక్ష్మి సిఐ క్రాంతి కుమార్ ఏం సి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ఇంకమేశ్వర్ టెంపుల్ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు రూరల్ మండల్ పార్టీ అధ్యక్షులు కటుకూరి దేవేందర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ సుధా అనిత రామకృష్ణ ఎక్స్ ఎంపీపీ స్వర్ణలత సమన్వయ కమిటీ సభ్యులు మంద రామచందర్ చిన్నాల గునాథ్ పంచగిరి జయమ్మ చందుపట్ల రాఘవరెడ్డి ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి పబ్బ శ్రీనివాస్ దుబాసి వెంకటస్వామి ఒంటేరు సారయ్య ఏకు రాజు నల్లల అనిల్ సదానందం గౌడ్ ఎక్స్ ఎంపిటిసి రవి ఎక్స్ సర్పంచి రమేష్ ఎండి బాబా శివదల బాలరాజు ఎండి అలీ ఆజి శ్రీకాంత్ రమేష్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు..

## ప్రజా ప్రభుత్వంలోని ప్రజా సంక్షేమం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించిన మంత్రి
- ఇందిరమ్మ ఇల్లు పేదల ఆత్మగౌర ప్రతీకలు



**వరంగల్, నేడు బ్యూరో:** ప్రజాప్రభుత్వంలోనే పేదల సొంతింటి కల నెరవేరుతుంద ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హనుమకొండలో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవం వేడుకల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో పేదల ఆత్మగౌరవ ప్రతీకలుగా ఇందిరమ్మ ఇల్లు నిలుస్తున్నాయ ని అన్నారు. మొదటి విడుదల ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేశామన్నారు. ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. జిల్లా అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని మంత్రి అన్నారు. గత 15 ఏళ్లలో ఈ ప్రాంత అభివృద్ధి కాగితాలు, హామీలకు పరిమితమైందని, హైదరాబాద్ సికింద్రాబాద్ లాగానే వరంగల్ హనుమకొండ నగరాలు కలిసి ఉంటాయని, అధికారం కు వచ్చిన నాటండి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. ప్రజలకు ప్రజాపాలన అందిస్తుందని తెలిపారు. 500 కు గ్యాస్ పథకం , 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఫ్రీ బస్ పథకం అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజ్, పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ,కూడా చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ నాయకత్వమే దేశానికి శ్రీరామరక్ష

- ఘనంగా నరేంద్ర మోడీ జన్మదినం
- బిజెపి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరం

**పాలకుర్తి , నేడు న్యూస్:** భారతీయ జనతాపార్టీ ( బీజేపీ) ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ బుధవారం రోజు ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాలకుర్తి దేవరుప్పుల కొడకండ్ల మండలాల కార్యకర్తలు పాల్గొన్న సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈరోజు తెలంగాణ విమోచన దినం అని, నిజాం రజాకార్ల నిరంకుశ పాలన అంతమై తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన రోజు అని, పాలకుర్తి నియోజకవర్గంలో దయాకర్ రావు దొర పాలన అంతమై దాదాపు రెండేళ్లు దగ్గరికొచ్చిందని కానీ పాలకుర్తి నియోజకవర్గంలో దొరల పాలన పోయి దొరసాని పాలన వచ్చిందని, నియోజకవర్గ ప్రజలకు ఇంకా స్వేచ్ఛ లభించలేదని,ఇంకా భానిస బ్రతుకు పోలేదని, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఈదొర దొరసాని పాలన నుండి విముక్తి కల్పించేందుకు బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదానం చేసిన వారిని అభినందించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని కొనియాడారు.నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ



పురోగతి సాధిస్తోంది అని, నరేంద్ర మోడీ నాయకత్వమే ఈ దేశానికి శ్రీరామరక్ష అని తెలిపారు.కరోనా విపత్తు వేళా ప్రపంచం మొత్తం అతలాకుతలం అయితే ప్రపంచం మొత్తం కరోనా నివారణ మందులు అందించి భారత్ ను విశ్వ గురువు స్థానం లో నిలిపారనికొని యాడారు.మోడీ జన్మదినం సెప్టెంబర్ 17నుండి గాంధీ జయంతి అక్టోబర్ 2 వరకు సేవా పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . ఈకార్యక్రమంలో బీజేపి పాలకుర్తి మండలం అధ్యక్షుడు మారం రవికుమార్ సమన్వయం చేయగా ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దొంగరి మహేందర్,కన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు చింత సృజన్, కార్యదర్శి దుంపల సంపత్,కమ్మగాని శ్రీకాంత్ , మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజ్ ,సొసైటి డైరెక్టర్ ఈర్ల రాజు,పట్టణ అధ్యక్షుడు పబ్బా సంతోష్,మచ్చ సునీల్,బోనగిరి శ్రీనివాస్,గుడికందుల సోమేశ్వర్, శ్రీను నాయక్,గణ గణ రాజు,నర్సింహ చారీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సాయుధ పోరాట ఫలితమే విలీనం

- ప్రపంచ చరిత్రలో మహోన్నతమైన ప్రజా పోరాటం తెలంగాణ సాయుధ పోరాటం
- సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్

**బోడుప్పల్, నేడు న్యూస్:** తెలంగాణ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలోనే మహోన్నతమైన ప్రజా పోరాటమని మేడిపల్లి మండల సిపిఐ కార్యదర్శి రచ్చ కిషన్ అన్నారు. మేడిపల్లి మండల పరిధిలోని బోడుప్పల్ నగర ఇందిరానగర్ చౌరస్తాలో తెలంగాణ విలీన దినోత్సవాలు బుధవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేసి తెలంగాణ సాయుధ పోరాట అమర వీరులకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా రచ్చ కిషన్ మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15న రాగా, హైదరాబాద్ సంస్థానం 1948 సెప్టెంబర్ 17న వచ్చిందన్నారు. దాదాపు ఒక సంవత్సరం తర్వాత తెలంగాణ గడ్డపై మువ్వన్నెల జెండా ఎగిరిందని తెలిపారు. ఈ మధ్యకాలంలో ప్రజా పోరాటం ఉధృతంగా కొనసాగుతున్న క్రమంలో ఆంధ్ర మహాసభ ప్రతినిధిగా రావి నారాయణరెడ్డి, కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధిగా బద్దం ఎల్లారెడ్డి, ఎఐటియుసి ప్రతినిధిగా మగ్దుం మహిమద్దీన్ లు 1947 సెప్టెంబర్ 11న సాయుధ పోరాటానికి పిలుపునిచ్చినారని వివరించారు. నిజాం నవాబులకు భూస్వాములకు, ప్రైవేట్ సైన్యంగా ఉన్న ఖాసీం రజ్వి నేతృత్వంలోని రజాకార్లపై ప్రజలు ఎర్రజెండా పట్టుకొని తిరగబడ్డారని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాయుధ దళాలు ప్రజలకు దిశా నిర్దేశం చేస్తూ దొరలకు, భూస్వాముల కబంధ హస్తాల నుంచి ఒక్కొక్క గ్రామాన్ని విముక్తి చేస్తూ 3 వేల గ్రామాలలో 10 లక్షల ఎకరాలను ప్రజలకు పంచిన ఘన చరిత్ర కమ్యూనిస్టులదని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శులు సిహెచ్. మాధవి, జి. నాగరాజు, ఏఐటిసి మండల కార్యదర్శి దండు రమేష్, బికేఎంయు మండల కార్యదర్శి కే. మహాలక్ష్మి, మండల కౌన్సిల్ సభ్యులు ఇస్తారి, సోమరాజు, సరిత తదితరులు పాల్గొన్నారు.



## నడికూడ మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

### ఎంపీడీవో గజ్జల విమల

**నడికుడా నేడు న్యూస్ :** ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా నడికూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూలమాల వేసి జాతీయ జెండా పతాకావిష్కరణ చేసిన నడికూడ ఎంపీడీఓ గజ్జెల విమల ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మల్హాల్ రావు,కుమారస్వామి, ఈర్ల చిన్ని,ఏ ఈ ఉదయ్ కుమార్,ఏపీవో విద్యావతి,ఈసీ రజినీకాంత్, సీనియర్ అసిస్టెంట్ సరోజన,టి ఏ లు స్వప్న, కుసుమ, రాధిక,కంప్యూటర్ ఆపరేటర్స్ ఆసిఫ్,సాగర్, ప్రకాష్, సాగర్, కార్యాలయ సిబ్బంది గోవిందు నవీన్ కుమార్, దొంతుల రాజేందర్, అంగన్వాడీ సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.



## అమరులకు నివాళులర్పించిన గంట కళావతి

**పరకాల, నేడు న్యూస్ :** పరకాల పట్టణంలో అమరవీరుల మైదానంలో అమరవీరులకు నివాళులర్పించిన పరకాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరకాల విప్లవాలకు పురిటి గడ్డ అని పేర్కొన్నారు. రజాకార్ల అకృత్యాలను ఎదిరించి నిలబడ్డ మన అమరుల వీరత్వాన్ని మనం స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. అమరవీరులకు గుర్తింపుగా పరకాలలో ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసి తగిన గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ ఈర్ల పాప, మహిళ పట్టణ కార్యదర్శి సాంబరాజు జ్యోతి, గుడెల్లి రజిత, అంబీర ఉమ, దాసరి పద్మ, కరుణ, వసంత తదితరులు పాల్గొన్నారు.



## కడ్తాల్ పెద్ద చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే

**నిర్మల్, నేడు బ్యూరో :** సోన్ మండలం కడ్తాల్‌లో భారీ వర్షాలకు తెగిపోయిన పెద్ద చెరువును బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి పంట నష్టపోయిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెరువు తెగిపోవడంతో వరి పంట పూర్తిగా దెబ్బతిన్నదని ఇసుక మేటలతో అపార నష్టం కలిగిందని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులతో మాట్లాడి నష్టపరిహారం అందేల చూస్తానని భరోసా ఇచ్చారు. చెరువు మరమ్మత్తులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, నిర్మల్ మండల పరిషత్ మాజీ అధ్యక్షులు వి సత్యనారాయణ గౌడ్, మండల నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.



## శ్రీ పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

**వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి మల్లారెడ్డి**

**పీర్జాదిగూడ, నేడు న్యూస్:** నగర పరిధిలోని పర్వతాపూర్‌లో కొలువుతీరిన శ్రీ పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా అమ్మవారికి అభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, బొడిగె స్వాతి కృష్ణ గౌడ్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ప్రభు, కోనేటి వెంకట్, యాసారం శ్రీనివాస్, కిరణ్, కిరణ్ నాయక్ పాల్గొన్నారు.



## ఘనంగా విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవం

**పాలకుర్తి, నేడు న్యూస్:** పాలకుర్తి మండల కేంద్రంలోని ఓంకారేశ్వర స్వామి ఆలయంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వబ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, యజ్ఞ మహోత్సవం ఆలయ అర్చకులు గంగు రఘు శర్మ,అర్చకులు ఆచార్య వినయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, సూపరిడెంట్ కొత్తపల్లి వెంకటయ్య,పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు ముత్తోజు రాజు, ప్రధాన కార్యదర్శి కడార్ల భానుచందర్, శ్రీపాద ఉప్పలాచారి,రామగిరి దామోదర్, కందుకూరి రాజేంద్ర చారి,నంగునూరి వెంకటేశ్వర్లు,శ్రీపాద శ్రీరాములు, నంగునూరి సత్యం,విశ్వనాధుల మోహనా చారి,పెండోట రవీంద్ర చారి,ముత్తోజు రాము,శ్రీపాద సోమేశ్వర చారి,రామగిరి నాగరాజు,అరేంద్ర అరవింద్,మారోజు బిక్షపతి,సోమరత్నం, పానుగంటి శివ తేజా తదితరులు పాల్గొన్నారు.



## పోషణ మాసోత్సవాలు ప్రారంభం

- దుండిగల్‌లో సామూహిక శ్రీమంతులు, పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసనలు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న అదనపు కలెక్టర్
- పోషకాహారంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచన

**మేడ్చల్, నేడు బ్యూరో:** పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి, పిల్లలు ఆరోగ్యంగా, సంతోషకరమైన జీవితాన్ని గడపాలని మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్త అన్నారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా బుధవారం మేడ్చల్ ప్రాజెక్ట్ లోని దుండిగల్ సెక్టార్ లో సాముహిక శ్రీమంతాలు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్త ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యాక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కూడా చేపించారు. అనంతరం అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కి అంగన్వాడీ సెంటర్ పరిధిలో న్యూట్రి గార్డెన్ ఏర్పాటు చేసుకోడానికి విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధికా గుప్త అంగన్వాడి టీచర్స్ కి, హెల్పర్స్ కి యూనిఫాంలు పంపిణీ చేశారు. పోషణం మాసం ప్రాముఖ్యతను ఉద్దేశించి తల్లులకు, టీచర్స్ కు, కమ్యూనిటీ పెద్దలకి అందరికి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంగన్వాడి సెంటర్ నుంచి ఇచ్చేటటువంటి పోషకాహారాన్ని ప్రతి లబ్ధిదారు తీసుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. పిల్లలు, తల్లులు అందరూ ఆరోగ్యంగా మానసికంగా, భౌతికంగానూ సంతోషంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని శారద, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.



## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**దేవరుప్పుల నేడు న్యూస్ :** నేడు ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా దేవరుప్పుల మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తహసీల్దార్ ఆడెపు ఆండాలు.అనంతరం సిబ్బందితో కలిసి సామూహిక జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజు,జూనియర్ అసిస్టెంట్లు,వీఆర్ఏ లు,కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సృష్టికి మూలకర్త విశ్వకర్మ భగవానుడు

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**



**జవహర్ నగర్, నేడు న్యూస్ :** సృష్టికి మూలకర్త విశ్వకర్మ అని మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు శామకూర మల్లారెడ్డి అన్నారు. బుధవారం విశ్వకర్మ జయంతి సందర్భంగా జవహర్ నగర్ కార్పొరేషన్ లో శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీమద్విరాట్ విశ్వకర్మ భగవానుడి యజ్ఞాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ విశ్వకర్మ సభ్యులంతా సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మేకల కావ్య, మనమయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుంకోజు కృష్ణమాచారి, ప్రధాన కార్యదర్శి తాటికొండ శ్రీరాములు, యజ్ఞ సమితి అధ్యక్షులు సుంకోజు రమేష్ చారి, జిల్లా విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం అధ్యక్షులు బాషపల్లి రమేష్ చారి, విశ్వబ్రాహ్మణ సంఘం జవహర్ నగర్ కమిటీ జేఏసీ అధ్యక్షుడు సోమాచారి, ప్రధాన కార్యదర్శి కేకే చారి, సలహాదారుడు పిన్నోజు సుధాకర్ చారి, విశ్వబ్రాహ్మణ యజ్ఞ కమిటీ అధ్యక్షుడు వెంకటరమణ, రమేష్ చారి, దయాకర్ చారి, మాజీ కోఆప్షన్ సభ్యురాలు శోభా రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మేకల అయ్యప్ప, ఆలూరి రాజశేఖర్, జవహర్ నగర్ అధ్యక్షులు భాష వోని కొండల ముదిరాజ్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గేటురేలకాయలపల్లి పోడు భూమిలో పత్తి పంట ధ్వంసం



**కారేపల్లి. నేడు న్యూస్ :** కారేపల్లి మండలంలో గేటురేలకాయల పల్లి సమీపంలో ధర్మసోత్ సూర్యంకు చెందిన పోడు భూమిలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పత్తి పంటను ధ్వంసం చేశారు. ధర్మసోత్ సూర్యం పోడు భూమి రెండు ఎకరాలలో పత్తిపంటను సాగు చేశాడు. పత్తి పంట పూతకాతకు వచ్చింది. ఈక్రమంలో సూర్యం బుధవారం పోడు భూమి వెళ్ళి చూడగా పత్తి చేను పీకివేసి ఉండటంతో రైతు అందోళన చెందాడు. పంటకు రూ. వేలాది పెట్టుబడి పెట్టి కాతకు వస్తున్న దశలో పత్తిని పీకివేయటంతో రైతుకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. ధ్వంసం అయిన పంట చేనును గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్‌బాబు, దారావత్ రవిలు సందర్శించారు. పోడు భూమికి హక్కుపత్రం లేక పోవటం, పంట చేలో బూట్లు అచ్చులు ఉండటం తో ఫారెస్టు అధికారులు ధ్వంసం చేసి ఉంటారనే అనుమానంతో కారేపల్లి, ఇల్లందు ఫారెస్టు అధికారులకు సమాచారం ఇవ్వగా తాము ఆప్రాంతానికి రాలేదని వారు తెల్పారు. పత్తిపంటను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

## 19న చలో హైదరాబాద్ గిరిజన సంక్షేమ కమిషనరేట్



**ఏన్కూర్. నేడు న్యూస్ :** గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతి షెడ్యూల్ విడుదల చేయడంలో ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుల మరియు సిఆర్టి ల సమస్యల పరిష్కారంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా ఈ నెల 19న మాసబ్ ట్యాంక్ చలో హైదరాబాద్ గిరిజన సంక్షేమ కమిషనరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శులు డిఎస్. నాగేశ్వరరావు,బి.రాందాస్ లు పిలుపునిచ్చారు.గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు షెడ్యూలు కోసం, పండిట్స్ పిఈటీ పోస్టులు అప్గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలని కోరుతూ, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలో పోస్టుల మంజూరీ కొరకు, సిఆర్టిలకు టైం స్కేల్ మంజూరు చేయాలని,వారికి నెల నెలా జీతాలు ఇవ్వాలని కోరుతూ,ఇతర సమస్యలపై అధికారులకు ఎన్నిసార్లు ప్రాతినిధ్యాలు చేసినా నిమ్మకు నీరెత్తిన విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని మూడు నెలలుగా పదోన్నతుల కౌన్సిలింగ్ నిర్వహించాలని గత ఏడాది నుంచి అనేక సమస్యలను పరిష్కారం చేయాలంటూ కమిషనర్ కార్యదర్శి, మంత్రులకు ప్రాతినిధ్యం చేసినప్పటికీ స్పందన లేదని తెలిపారు. అనివార్యంగా పోరాటం చేయవలసి వస్తుందని పేర్కొన్నారు. ఇందుకు గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయమే కారణమని ఆరోపించారు. అప్పటికి అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి ముందుకు రాకుంటే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అందుకు అధికారులే బాధ్యత వహించాలని వారు తెలిపారు.19 జరుగు గిరిజన సంక్షేమ కమిషనరేట్ ముట్టడి కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.రాంచంద్, మూడ్ పుల్లయ్య, శంకర్రావు, ఎం. నాగేశ్వరరావు,శ్యాం కుమార్, ఆసీబ్ మియా, శ్రీనివాస్, శివ నాయక్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశాన్ని సూపర్ పవర్‌గా మార్చడమే మోదీ లక్ష్యం : బిజెపి

**వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్**



**వరంగల్, నేడు బ్యూరో:** భారతదేశ సూపర్ పవర్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ అహర్నిశలు శ్రమిస్తున్నారని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ పేర్కొన్నారు. బుధవారం ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ దేశంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కేంద్రం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా మోడీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు. ఇందులో భాగంగానే అమెరికా ఎంత ఒత్తిడి చేసినా రైతుకు నష్టం కలిగించే పరికరాలను దిగుమతి చేసుకునేందుకు నిరాకరిస్తున్నారని వెల్లడించారు. దీంతో కక్ష కట్టిన అమెరికా ఇండియాపై ఎన్ని టారిఫ్ లు విధించినా భయపడకుండా రైతు క్షేమం కోసం పాటుపడుతున్నారని వివరించారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా నేటి నుంచి గాంధీ జయంతి , లాల్ బహదూర్ శాస్త్రి జయంతి ఆయన అక్టోబర్ రెండు వరకు సేవాపక్ష కార్యక్రమాలను జిల్లా కన్వీనర్ కనుకుంట్ల రంజిత్, కో కన్వీనర్లు కర్నే రవీందర్, కొంతం సంగీత్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే బీజేపీ నేతలు బుధవారం పలుచోట్ల రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. రక్తదానానికి యువత ముందుకు రావడం ఆనందంగా ఉందని రవికుమార్ వెల్లడించారు. భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను నరేంద్ర మోడీ ప్రపంచానికి చాటుతూ, దేశ గొప్పతనాన్ని తెలియజేస్తున్నారని తెలిపారు. ఎప్పటికైనా ప్రపంచానికి విశ్వ గురువుగా భారత్ నిలవడం ఖాయమని, అది నరేంద్ర మోడీ తోనే సాధ్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు సోమ్లానాయక్ మృతి

**పూలమాల వేసి నివాళులర్పించిన నల్ల శ్రీరామ్**



**దేవరుప్పుల నేడు న్యూస్ :** పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలం, లకావత్ తండా (డీ) గ్రామానికి చెందిన లావుడ్యా సోమ్లా నాయక్ (54) నిన్న సాయంత్రం అనారోగ్యంతో మరణించగా ఈ రోజు వారి ఇంటికి వెళ్లి వారి భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ దేవరుప్పుల మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బోడయ్య కన్నా,దేవరుప్పుల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న,విజయ డైరీ జిల్లా చైర్మెన్ కాసారపు ధర్మా రెడ్డి,నాయకులు ఓడపల్లి రవి,రెడ్డిరాజుల రమేష్,సోమ్లా, తోటకూరి పాండు,బీసీ,ఎస్సీ, మైనార్టీసెల్ అధ్యక్షులు కాడబోయిన గణేష్,ఇనుముల నాగరాజు,మహ్మద్ రసూల్, మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్,నాయకులు రామచంద్రనాయక్, మాసంపెల్లి సాత్విక్ పటేల్,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



## మెగా హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**వరంగల్ ,నేడు బ్యూరో:** వరంగల్ నగరంలోని లష్కర్ సింగారం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా మెగా హెల్త్ క్యాంప్ ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. ఈ నెల 17 నుంచి అక్టోబరు 2 వరకు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తారని చెప్పారు. మహిళలకు వివిధ రకాల స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించి, అవసరమైన వారికి తగిన వైద్య సేవలను అందించాలని వైద్యఆరోగ్యశాఖ అధికారులను ఎంపీ డా.కడియం కావ్య ఆదేశించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం టి.బి పేషంట్లకు ఎంపీ న్యూట్రిషన్ కిట్ల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, ఇతర వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఊబకాయంపై అవగాహన సదస్సులు

**మేడ్చల్, నేడు న్యూస్ :** జాతీయ చిన్న పిల్లల ఊబకాయ అవగాహన మాసం సందర్భంగా మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో పాఠశాల లోని విద్యార్థులకు, గ్రామాలలోని కుటుంబాలలో ప్రత్యేక సర్వే నిర్వహించడంతో పాటు ఊబకాయంపై అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 11వ తేదీన వైద్య కళాశాలలో వైద్య విద్య అభ్యసిస్తున్న గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ప్రత్యేక పోస్టర్ ను ప్రదర్శించే పోటీ నిర్వహించారు. అనంతరం 13న మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం తండా, యాడారం గ్రామాలలో మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కు చెందిన కమ్యూనిటీ వైద్య విభాగం వైద్యులు ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక సర్వే నిర్వహించి చిన్న పిల్లలున్న ఇళ్లలో ఊబకాయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలలో ప్రొఫెసర్ శివరామకృష్ణ, షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ ప్రొఫెసర్ డా. దేవేంద్ర సింగ్ నేగి, ప్రిన్సిపాల్ మెడిసిటి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డాక్టర్ సి.గీత, మెడికల్ అడ్మినిస్ట్రేషన్ ప్రొఫెసర్ డాక్టర్ సుదర్శన్ రాజ్, పీడియాట్రిక్ విభాగం, మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డాక్టర్ మీనాక్షి, మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, వైద్యులు, వైద్య విద్యార్థులు, నర్సింగ్, పారా మెడికల్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం

**వరంగల్, నేడు బ్యూరో:** తెలంగాణ ఆర్థిక ప్రగతి సంక్షేమ లక్ష్యంగా అగ్రగామి రాష్ట్రంగా మారిందనిఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. బుధవారం వరంగల్ నగరంలోని ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఎగరవేశారు .విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ ఉద్యోగుల అమర స్తూపం వద్ద పూలదండ వేసి నివాళులర్పించారు .



## జాతీయ జెండా ఎగరవేసిన జిడబ్ల్యూఎంసి మేయర్

**వరంగల్, నేడు బ్యూరో:** తెలంగాణ పాలన దినోత్సవం సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో మేయర్ గుండు సుధారాణి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో బల్దియా కమిషనర్ చాహత్ వాజ్పాయ్, మున్సిపల్అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**గుండాల నేడు న్యూస్ :** గుండాల మండల కేంద్రంలోని ఆయా ప్రభుత్వ కార్యాల్లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం వద్ద ఎమ్మార్వో ఎస్ హరికృష్ణ ఎంపీడీవో ఆఫీస్ వద్ద దేవేందర్రావు పోలీస్ స్టేషన్లో ఎస్సై తేజం రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షులు ఏలూరు రామిరెడ్డి సీసీ బ్యాంకు వద్ద చైర్మన్ లింగాల బిక్షం జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సలీమ్, సీనియర్ అసిస్టెంట్ దేవేందర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు



## వైభవంగా శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞం

**జవహర్ నగర్, నేడు న్యూస్ :** శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా బుధవారం బాలాజీ నగర్ లో జవహర్ నగర్ శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మహావిద్యాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, బీసీ సంఘం జాతీయ నాయకులు జాజుల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుడు కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలకు జవహర్ నగర్ లోని విశ్వబ్రాహ్మణ కుటుంబ సపరివారంతో తరలివచ్చారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య యాగం నిర్వహించి, విశ్వకర్మలకు ప్రసాదం అందజేశారు. గణపతి హోమం పారాయణ పూజ విరాట్ విశ్వకర్మ యజ్ఞం తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ విశ్వకర్మల చరిత్రను వారు సమాజానికి చేస్తున్న సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ కావ్య, కాంగ్రెస్ పార్టీ జవహర్ నగర అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు గొడుగు వేణు ముదిరాజ్, కుతాడి సాయికుమార్, మాజీ కోఆప్షన్ సభ్యురాలు శోభా రెడ్డి, నాయకులు తాటికొండ శ్రీరాములు, మేకల అయ్యప్ప, బింగి సతీష్ గౌడ్, కేకే చారి తదితరులు పాల్గొన్నారు.



## భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా అన్నదానం

**గుండాల నేడు న్యూస్:** గుండాల మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు పింగళి విజయభాస్కర్ రెడ్డి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా గుండాల మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భువనగిరి బిజెపి పార్లమెంట్ నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి జిల్లా కోశాధికారి మండల ఇన్చార్జ్ గుజ్జ సోమ నరసయ్య జిల్లా కౌన్సిలర్ మెంబర్ చెడ నాగయ్య మండల ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి మండల వైస్ ప్రెసిడెంట్ బుక్క చంద్రశేఖర్ వెంపటి సురేష్ మోకు దయాకర్ రెడ్డి బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ వివాకర్ రెడ్డి మండల కోశాధికారి పరమేశ్వరి మండల కార్యదర్శి కుక్కల కృష్ణ మల్లేష్ పంజాల బాలరాజు మాజీ మండల అధ్యక్షులు బిక్కిరెడ్డి మదమోహన్ రెడ్డి మండల ఎగ్జిక్యూటివ్ నెంబర్ దూరం రమేష్ బిజెపి సీనియర్ నాయకులు బొడ్డుపల్లి నరేష్ అవినాష్ రెడ్డి యామగాన్ని బాలయ్య మల్లారెడ్డి ఎండి వజీర్ కార్తీక్ సింగారం సోమ్రాజు గంగాపురం బూతు అధ్యక్షులు గొల్లపల్లి సురేష్ గుండాల బూత్ అధ్యక్షులు నల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ పోలీస్ అకాడమీలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**రాజేంద్రనగర్ నేడు న్యూస్ :** తెలంగాణ ప్రజాపాలనా దినోత్సవం జరుపుకోవటం తెలంగాణ ప్రజల ఎన్ని ఏండ్ల నిరీక్షణ ఫలించిందని డైరెక్టర్ అభిలాష అన్నారు. తెలంగాణ పోలీస్ అకాడమీలో అకాడమీ డైరెక్టర్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ ముఖ్య అతిథిగా పాల్గొని రాణి రుద్రమ దేవి ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఉద్యమంలో ఎందరో అసువులుబాసి, వారి త్యాగఫలితమే ఈ దినోత్సకామని శుభాకాంక్షలు తెలిపారు. ఆ త్యాగ ధనులలో దొడ్డి కొమరయ్య, ఇంకా ఎందరో త్యాగసీనులను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవలసిన అవసరం ఉందన్నారు. 1947 లో భారత దేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత, హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలో ఉన్నందున, భారత ప్రభుత్వం ఆపరేషన్ పోలో ద్వారా 1948 సెప్టెంబర్ నెలలో భారత్ లో కలిపి ప్రజాస్వామ్యలో తెలంగాణాకు కొత్త శకం ప్రారంభించిందన్నారు. 2024 సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలనా దినోత్సవంగా సెప్టెంబర్ 17 ను ప్రకటించిందన్నారు. ఆ నాటి నుండి ప్రజాపాలన దినోత్సవంగా ప్రజలకు న్యాయం, సమానత్యం ఈ ప్రజా ప్రభుత్యంలో అందించేందుకు ఎంతో కృషి చేస్తుందని కొనియాడారు. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ డి.మురళీధర్, డిప్యూటీ డైరెక్టర్లు ఎన్.వెంకటేశ్వర్లు, శ్రీరామామూర్తి, కేఆర్కే ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్లు జీ.వెంకట్రావు, వీ. శ్రీనివాస్ రెడ్డి, పిసివి.రమణ, వి.శ్రీనివాస్ రావులు, అకాడెమీ ఇండోర్, ఔట్డోర్ డీఎస్పీలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన ఎల్లబోయిన చరణ్

**పాలకుర్తి,నేడు న్యూస్:** స్టేషన్ఘన్పూర్ శివాని గురుకులంలో ఈ నెల 14 నుండి నిర్వహించినటువంటి జిల్లా స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో జెడ్పిహెచ్ఎస్ పాలకుర్తి పదవ తరగతి విద్యార్థి ఎల్లబోయిన చరణ్ తన ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక కావడం జరిగింది. రాష్ట్ర స్థాయి క్రీడలు ఈనెల 22, 23,24 తేదీలలో మహబూబాబాద్ జిల్లాలోని నెల్లికుదురు మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి, ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్, గుగులోతు బలరాం, బైకాని వెంకన్న, అశోక్ రవి, సుమత, శోభ, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మామిండ్ల సొమ్మల్లు, తల్లిదండ్రులు గ్రామస్తులు అభినందించారు.



## మానవాళి మనుగడ సాగాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

### ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**మొయినాబాద్ నేడు న్యూస్:** మానవళి మనుగడ సాగాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటవలసిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మొయినాబాద్ మండల పరిధిలోని తోల్కట్ట గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రామానంద ట్రస్ట్ ఆవరణలో మొక్కలు నాటేందుకు హాజరైన మంత్రి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాలుష్య నివారణ చెందాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటితే కాలుష్యాన్ని దూరం చేయడంతో పాటు వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిందని దానికి పార్టీలకతీతంగా అందరూ తోడై కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఎమ్మెల్సీ వాణిదేవి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,షాబాద్ దర్శన్,మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్,ఫిషర్మెన్ మహేందర్ ముదిరాజ్,పల్లగోల్ల అశోక్ యాదవ్, పట్నం రామ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అత్తాపురం సదానందం గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

### ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు



**వలిగొండ,నేడు న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ సారాధ్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా సేవా పక్షం మండల కన్వీనర్ కందుల తానేష, కో కన్వీనర్లు మందుల లక్ష్మి, పల్లెర్ల నరసింహ ల ఆధ్వర్యంలో వలిగొండ పట్టణంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు జాతీయ పతాకావిష్కరణ, మోడీ పుట్టినరోజు సందర్భంగా లలిత కలెక్షన్ వద్ద, ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.... రజాకారుల కబంధ హస్తాల నుండి తెలంగాణకు నిజమైన విముక్తి సెప్టెంబర్ 17వ తేదీన జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా ప్రధానమంత్రి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, రానున్న రోజుల్లో వారి నాయకత్వంలో భారతదేశం మరింత అభివృద్ధి చెందాలని ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్, సిఎన్ రెడ్డి, బందారపు లింగస్వామి, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, బంధారపు రాములు, శిలోజు శ్రీరాములు, బచ్చు శ్రీనివాస్, ఎలిమినేటి వెంకటేశం, పాక పుల్లయ్య , మైసొల్ల రామనర్స్, బిక్షం, మండల పదాధికారులు లోడే లింగస్వామి గౌడ్, దయాకర్, నాగరాజు, వెంకటేశం ,రంజిత్ రెడ్డి, రామచంద్రు, అంజమ్మ, మచ్చగిరి, మహేష్, నరేందర్ రెడ్డి వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**జవహర్ నగర్, నేడు న్యూస్ :** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కమిషనర్ వసంత ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో స్పెషల్ ఆఫీసర్ అలివేలు మంగతాయారు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యాలయం అధికారులకు, ఉద్యోగులకు, సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యాలయం ఆవరణలో బ్లూ క్రాస్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆంటీ రాబిస్ వ్యాక్సిన్ శిబిరంలో పాల్గొని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి ఇ మాధవాచారి, మేనేజర్ నగేష్ బాబు, ఆర్వో వెంకటేశం, జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


## విశ్వకర్మ జయంతి



**రాజేంద్రనగర్ నేడు న్యూస్ :** భారతీయ శిల్పకారుడు, సృష్టికర్త విశ్వకర్మ జయంతిని జరుపుకోవడం సంతోషంగా ఉందని రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవ్ పల్లి డివిజన్ శాంతినగర్ కాటేదాన్ లో రంగారెడ్డి జిల్లా విశ్వ బ్రాహ్మణ (విశ్వకర్మ) సంఘం ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవము, శ్రీ విరాట్ విశ్వకర్మ దేవాలయం శాంతినగర్ కాటేదాన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్తీక్ రెడ్డి శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవములో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ సద్వినియోగించుకోవాలి

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్




**రాజేంద్రనగర్ నేడు న్యూస్ :** సీఎం రిలీఫ్ ఫండ్ లను ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కిస్మత్ పూర్ కు చెందిన పాండుకు రూ.5 లక్షలు, సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసీ భానుప్రసాద్ కు రూ.60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ లు అందేలాచూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, రాజు, సురేష్ గౌడ్, సంగారెడ్డి, టిల్లు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి మున్సిపాలిటీలో ప్రజాపాలన దినోత్సవం



**రాజేంద్రనగర్ నేడు న్యూస్ :** ప్రజాపాలన దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మున్సిపాలిటీపరిధిలో కమిషనర్ ఆధ్వర్యంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ టి. కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛత హి సేవ గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మైలారం శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను సన్మానించిన మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి



**రాజేంద్రనగర్ నేడు న్యూస్ :** జీవితంలో గొప్ప వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి అన్నారు. మణికొండ మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో, వివిధ పాఠశాలలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు గండిపేట మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులను గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వివరించారు. జీవితంలో మనం ఎక్కడున్నా ఉపాధ్యాయులను మరిచిపోవద్దన్నారు. ఉపాధ్యాయులు పదోన్నతి పొందడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు.

## ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో మంత్రి కొండా సురేఖ



**వరంగల్ ,నేడు బ్యూరో:** వరంగల్ ఓ సిటీఐ డి ఓ సి మైదానంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ప్రజాప్రతినిధులు పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జవహర్‌నగర్‌లో ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

**జవహర్ నగర్, నేడు న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ జవహర్ నగర్ ఈస్ట్ డివిజన్ అధ్యక్షుడు కర్లపూడి జోగారావు ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకలలో ఉప్పల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం బాలాజీ నగర్ లో జోగారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రక్తదాన శిబిరం జవహర్ నగర్ కరీంనగర్ అనిల్ గుప్తా, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కావాలి మహేందర్ యాదవ్, వెస్ట్ డివిజన్ అధ్యక్షుడు కమలాకర్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు మహిపాల్ రెడ్డి, నాయకులు గిరి కత్తుల వెంకన్న, డాక్టర్ యాదగిరి, విష్ణువర్ధన్ రెడ్డి, అశోక్, శ్రీధర్ ,కనకరాజు, లిఖిత్ యాదవ్, మాధవి, లత, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## జక్కుల రాజును పరామర్శించిన యాదవ సంఘం నాయకులు

**పాలకుర్తి, నేడు న్యూస్:** పాలకుర్తి మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన అఖిలభారత యాదవ మహాసభ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు జక్కుల రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి జనగామ జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా.. బుధవారం పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన యాదవ సంఘం నాయకులు వివిధ పార్టీల నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మాసభ మండల అధ్యక్షుడు సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, సలేంద్ర సోమన్న, బెల్లి యుగంధర్, జక్కుల వేణుమాధవ్, తోడుసు అశోక్, ఘనగాని రాజేందర్, కూస భాస్కర్, తాళ్లపల్లి మల్లయ్య ఉన్నారు.



## మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

**రాజేంద్రనగర్ నేడు న్యూస్ :** బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్యేక అధికారి పి.శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ పోరాటం ఎంతో గొప్పదని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డి.చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఆర్ఓ శివకుమార్, జేఏఓ ఎం.స్వాతి, వివిధ పార్టీల నాయకులు, వివిధ కాలనీల అసోసియేషన్ ప్రెసిడెంట్లు, వివిధ సెక్షన్ల అధికారులు, సూపర్ వైజర్ అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డు అధికారులు, బీసీలు, డీఈఓలు, డబ్ల్యూఐలు,ఆర్పీలు, శానిటరి జవాన్లు పాల్గొన్నారు.




## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**రాజేంద్రనగర్ నేడు న్యూస్ :** విశ్వకర్మ ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని బీజేపీ నాయకులు వై.శ్రీధర్ అన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్లో విరాట్ విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో భాగంగా మల్లేష్ చారి, రాఘవేంద్ర చారి ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో పాల్గొనడంసంతోషంగా ఉందని వివరించారు. విశ్వకర్మ విశ్వాన్ని సృష్టించారని గుర్తించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పున్నమినేని మల్లేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పసుపుల ముదిరాజు, సత్యనారాయణ ముదిరాజ్, బండారి బాలకృష్ణ, ఎల్ వెంకటేష్, సరిత రెడ్డి, రమాదేవి, లావణ్య, సుధాకర్ రెడ్డి, శివకుమార్ పాల్గొన్నారు.

# ఫెడ్ రేట్ల కోత అంచనాలు.. 25,300 ఎగువకు నిఫ్టీ



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండోరోజూ లాభాల్లో ముగిశాయి. భారత్–అమెరికా మధ్య వాణిజ్య చర్చల్లో పురోగతి, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా బ్యాంకింగ్, ఐటీ స్టాక్స్ సూచీలను ముందుకు నడిపించాయి. ఈ క్రమంలోనే నిఫ్టీ 25,300 ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 82,506.40 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,380.69) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా 82,490.47 – 82,741.95 మధ్య ఓ మోస్తరు శ్రేణిలోనే కదలాడింది. చివరికి 313.02 పాయింట్ల లాభంతో 82,693.71 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 91.15 పాయింట్ల లాభంతో 25,330.25 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.84గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బీఈఎల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, మారుతీ సుజుకీ, ట్రెంట్ షేర్లు ప్రధానంగా రాణించాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్, ఐటీసీ, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు నష్టాలు చవిచూశాయి. ఆసియా మార్కెట్లలో షాంఘై, హాంకాంగ్ మార్కెట్‌లు లాభపడగా.. దక్షిణ కొరియా, జపాన్ మార్కెట్లు నష్టాలు చవిచూశాయి. యూరోపియన్ మార్కెట్‌లు లాభాల్లో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.07 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,665.82 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.







## పేటీఎంలో యూపీఐ క్రెడిట్ లైన్ సదుపాయం..

ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ పేటీఎం యూపీఐ క్రెడిట్ లైన్ సదుయాన్ని తీసుకొచ్చింది. 'పేటీఎం పోస్ట్‌పెయిడ్' పేరిట దీన్ని లాంచ్ చేసింది. సూర్యోదయ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంక్‌తో కలిసి ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ సదుపాయం ద్వారా యూపీఐ చెల్లింపులు చేసి వచ్చే నెల ఒకేసారి బిల్లు చెల్లించుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. యూపీఐ వేదికగా స్వల్పకాలిక అవసరాలకు తీసుకునే డిజిటల్ రుణాలను క్రెడిట్ లైన్‌గా వ్యవహరిస్తారు. ఈ రుణం ద్వారా యూపీఐ యూజర్లు మర్చంటర్లకు స్కాన్ చేసి పేమెంట్లు చేయొచ్చు. వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలో నగదు నిల్వలతో సంబంధం లేకుండా మీకు అందుబాటులో ఉన్న ప్రీ అప్రూవ్డ్ క్రెడిట్‌లైన్ నుంచి డెబిట్ అవుతుంది. బిల్లింగ్ సైకిల్ ఆధారంగా తిరిగి చెల్లింపులు చేయొచ్చు. ఇప్పటికే ఉన్న బ్యాంక్ వినియోగదారులతో పాటు కొత్త వినియోగదారులకూ ఈ సదుపాయం కల్పిస్తున్నట్లు పేటీఎం ఓ ప్రకటనలో తెలిపింది.

### ఎలా వాడాలి? ప్రయోజనమేంటి?

- పేటీఎం యాప్ ఓపెన్ చేసి మర్చంట్ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి క్రెడిట్‌లైన్ ఎంపిక చేసుకుని చెల్లింపులు చేయొచ్చు.
- యూపీఐ మాదిరిగానే పిన్ ఎంటర్ చేసి లావాదేవీలను పూర్తి చేయొచ్చు.
- క్యూఆర్ కోడ్, ఆన్‌లైన్ కొనుగోళ్లు, యుటిలిటీ బిల్లు చెల్లింపులకు ఈ క్రెడిట్‌లైన్‌ను వినియోగించుకోవచ్చు.
- వ్యక్తుల నుంచి వ్యక్తులకు చెల్లింపులు చేసే వెసులుబాటు లేదు.
- బ్యాంకులో నగదులేని సందర్భాల్లో యూపీఐ క్రెడిట్‌లైన్ ఉపయోగపడుతుంది.
- నెలకు రూ.60 వేలు వరకు కొనుగోళ్లు చేయొచ్చు. 30 రోజుల వరకు వడ్డీలేని కాలాన్ని వినియోగించుకుని తిరిగి చెల్లింపులు చేయొచ్చు.
- ప్రతి నెలా ఒకటో తేదీని బిల్లింగ్ అవుతుందని పేటీఎం పేర్కొంది.
- ఒకసారి పేటీఎం పోస్ట్‌పెయిడ్ యాక్టివేట్ చేసుకున్నాక తక్షణమే చెల్లింపులకు అవకాశం లభిస్తుంది.
- మీరు వినియోగించుకున్న మొత్తానికి స్వల్ప మొత్తంలో ఫీజు చెల్లిస్తే సరిపోతుందని పేటీఎం పేర్కొంది.




## ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్..

### ఫైనల్‌కు దూసుకెళ్లిన నీరజ్ చోప్రా

**టోక్యో:** భారత జావెలిన్ సూపర్‌స్టార్ నీరజ్ చోప్రా ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు దూసుకెళ్లాడు. బుధవారం జరిగిన క్వాలిఫయింగ్ రౌండ్‌లో తొలి ప్రయత్నంలోనే 84.85 మీటర్ల త్రోతో ఫైనల్‌కు అర్హత సాధించాడు. ఆటోమేటిక్ క్వాలిఫయింగ్ మార్కు 84.50 మీటర్లు. దీంతో నీరజ్‌కు మళ్లీ త్రో విసిరే అవసరం రాలేదు. పోలండ్ అథ్లెట్ డేవిడ్ వెంగెర్ తొలి రెండు ప్రయత్నాల్లో (79.72 మీ, 73.97 మీ)తో వెనకబడ్డాడు. కానీ, ఇతను మూడో ప్రయత్నంలో 85.67 మీటర్లు విసిరి ఫైనల్‌కు అర్హత సాధించాడు. జర్మన్ అథ్లెట్ జులియన్ వెబర్ తొలి ప్రయత్నంలో (82.29 మీ) విసరగా.. రెండో ప్రయత్నంలో (87.21 మీ) త్రోతో ఫైనల్‌కు క్వాలిఫై అయ్యాడు. గురువారం ఫైనల్ జరగనుంది.



## ఆయన చేతుల మీదుగా ట్రోఫీ ఇవ్వొద్దు

### ఏసీసీకి సూర్యకుమార్ మెసేజ్

ఆసియా కప్‌లో రోజుకో అంశం తీవ్ర చర్చకు దారి తీస్తోంది. తొలి నుంచే భారత్ – పాకిస్థాన్ మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేయాలంటూ డిమాండ్లు వచ్చాయి. పాకిస్థాన్‌తో మ్యాచ్ అనంతరం ఆ జట్టు ఆటగాళ్లతో టీమ్‌ఇండియా ప్లేయర్లు కరచాలనం చేయలేదు. అప్పట్నుంచి ఆ జట్టు మాజీలు భారత్‌పై నోరుపారేసుకోవడం చూశాం. తాజాగా మరో వార్త సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. భారత సారథి సూర్యకుమార్ యాదవ్ ఆసియా క్రికెట్ బోర్డుకు ఓ మెసేజ్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ తాము విజేతగా నిలిస్తే.. మోసిన్ నక్వీ చేతుల మీదుగా ట్రోఫీని అందజేయొద్దని సూర్య కోరినట్లు తెలుస్తోంది. పాక్ క్రికెట్ బోర్డు ప్రెసిడెంట్ అయిన నక్వీనే ప్రస్తుతం ఏసీసీ అధ్యక్షుడిగా ఉన్నారు. ఇలాంటి విషయంలో ముందే నిర్ణయం తీసుకోవాలని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కూడా విన్నవించినట్లు సమాచారం. లేకపోతే మైదానంలో గత చేదు అనుభవం ఎదురయ్యే ప్రమాదం లేకపోలేదని ఆ బోర్డు భావిస్తోంది.

### మళ్లీ తలపడతారా?

గ్రూప్ స్టేజ్‌లో భారత్ – పాకిస్థాన్ మ్యాచ్ జరిగింది. ఇందులో టీమ్‌ఇండియా ఘన విజయం సాధించింది. భారత్ సూపర్– 4లో అడుగు పెట్టేసినట్లే. ఇక పాకిస్థాన్ పరిస్థితి తెలియాలంటే ఇవాళ్టి మ్యాచ్ అత్యంత కీలకం. యూఏఈతో పోరులో ఓడితే ఇంటిముఖం పడుతుంది. గెలిస్తే సూపర్ –4లో మరోసారి భారత్‌తో ఆడాల్సి ఉంటుంది. ఇప్పటికే తొలి మ్యాచ్‌లో ఇరు జట్లూ ఎదురైతేనే పరిస్థితి ఇలా ఉంది. ఇక తర్వాత దశ నుంచి ఇరు జట్లూ ఫైనల్‌కు చేరుకుంటే పరిస్థితులు ఇంకా ఎలా మారుతాయోనని పలువురు అంటున్నారు. ఇదంతా సాధ్యపడాలంటే ముందు యూఏఈపై పాకిస్థాన్ తన చివరి లీగ్ మ్యాచ్‌లో గెలిచి తీరాలి.

### నిన్న రాత్రంతా వాట్సాప్ సందేశాలు..

ఇవాళ యూఏఈతో ఆడాలా? వద్దా? అనే దానిపై పాకిస్థాన్ మేనేజ్‌మెంట్ తీవ్రంగా చర్చించినట్లు క్రికెట్ వర్గాలు తెలిపాయి. మంగళవారం రాత్రి వరకూ తమ జట్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో తెలియని పరిస్థితి. ఆ దేశ జర్నలిస్ట్‌లకు మేనేజ్‌మెంట్ నిరంతరం సందేశాలు పంపించినట్లు కథనాలు వచ్చాయి. రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను టోర్నీ నుంచి తొలగించాలనే పాక్ డిమాండ్‌ను ఐసీసీ తిరస్కరించింది. అయితే, ఆ జట్టు మ్యాచులకు రిచర్డ్‌సన్ రిఫరీగా వ్యవహరిస్తారని పేర్కొంది. దీంతో పీసీబీ ఆడేందుకు అంగీకరించింది. తమ జట్టు ఆర్థిక ప్రయోజనాల కోసం తప్పక అనుమతి ఇవ్వాల్సి వచ్చినట్లు తెలుస్తోంది. దీనిని కూడా వ్యూహాత్మకంగా తమ మీడియాలో పాజిటివ్‌గా ప్రచారం చేసుకోవడం గమనార్హం.

# ఐసీసీ టీ20 ర్యాంకులు..

### అన్నింటా మనోళ్లే టాపర్లు




ఆసియా కప్‌లో వరుసగా రెండు మ్యాచుల్లో దుమ్మురేపిన టీమ్‌ఇండియా ఆటగాళ్లు ఐసీసీ ర్యాంకుల్లోనూ దూసుకొచ్చారు. ఇప్పటికే టీ20 బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ, ఆల్‌రౌండర్ల జాబితాలో హార్దిక్ పాండ్య అగ్రస్థానంలో ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు బౌలింగ్‌లోనూ టాప్ ర్యాంక్ భారత క్రికెటర్‌కే దక్కింది. తాజాగా ఐసీసీ ర్యాంకులను ప్రకటించింది.

### మూడు ర్యాంకులు మెరుగుపర్చుకొని..

ఏడాదంతా అదరగొట్టిన వరుణ్ చక్రవర్తి ఐసీసీ టీ20 టాప్ ర్యాంకర్‌గా నిలిచాడు. దీంతో భారత్ తరఫున అగ్రస్థానం దక్కించుకున్న మూడో బౌలర్‌గా నిలిచాడు. ఇప్పటి వరకూ జస్‌ప్రీత్ బుమ్రా, రవి బిష్ణోయ్ ఈ ఘనత సాధించారు. ఆసియా కప్‌లో వరుసగా రెండు మ్యాచుల్లోనూ నాణ్యమైన ప్రదర్శన చేయడంతో వరుణ్ ర్యాంకింగ్ మారిపోయింది. మూడు స్థానాలు ఎగబాకి అగ్రస్థానానికి చేరాడు. ప్రస్తుతం వరుణ్ ఖాతాలో 733 పాయింట్లు ఉన్నాయి. అతడి తర్వాత జాకబ్ డఫీ (717), అకీల్ హుసేన్ (707), ఆడమ్ జంపా (700), అదిల్ రషీద్ (677) టాప్ –5లో ఉన్నారు. గత కొద్ది రోజులుగా జట్టులో స్థానం దక్కించుకోలేకపోతున్న రవి బిష్ణోయ్ రెండు ర్యాంకులు దిగజారి 8వ స్థానంలో కొనసాగుతున్నాడు. గత రెండు టీ20ల్లో ఏడు వికెట్లు తీసిన కుల్‌దీప్ యాదవ్ ఏకంగా 16 స్థానాలను మెరుగుపర్చుకుని 23వ ర్యాంకులోకి దూసుకొచ్చాడు.

### అభిషేక్, హార్దిక్‌దే...



ఆసియా కప్‌లో తొలి రెండు మ్యాచుల్లోనూ దూకుడుగా ఆడిన అభిషేక్ శర్మ (884) తన పాయింట్లను పెంచుకున్నాడు. దక్షిణాఫ్రికాపై భారీ శతకం చేసిన ఫిల్ సాల్ట్ (838), దూకుడుగా ఆడిన జోస్ బట్లర్ (794) తమ స్థానాలను మెరుగుపర్చుకున్నారు. ఇక తిలక్ వర్మ (792) నాలుగో ర్యాంకుకు పడిపోయాడు. పాక్‌పై కీలక ఇన్నింగ్స్ ఆడిన సూర్య కుమార్ (747) కూడా ఒక స్థానం దిగజారి ఏడులో నిలిచాడు. ఇక ఆల్‌రౌండర్ల జాబితాలో హార్దిక్ పాండ్య (237)నే టాపర్. అక్షర్ పటేల్ (163) రెండు స్థానాలు ఎగబాకి 12వ ర్యాంక్‌కు, అభిషేక్ శర్మ (161) నాలుగు స్థానాలు దూసుకొచ్చి 14వ ర్యాంకులో చేరారు.

## మోదీతో కలిసి తిన్న ఆ థాలీని ఎప్పటికీ మర్చిపోలేను : విశ్వనాథన్ ఆనంద్



నేడు భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ గతంలో ప్రధాని నరేంద్ర మోదీతో తనకున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గతంలో జాతీయ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనడానికి తాను గుజరాత్ వెళ్లినప్పుడు మోదీతో కలిసి భోజనం చేసినట్లు పేర్కొన్నారు. అది తనకు ఎంతో ప్రత్యేకమైన రోజని పేర్కొన్నారు. సాధారణంగా మాటల మధ్యలో తనకు గుజరాతీ థాలీ తినాలని ఉందని మోదీకి చెప్పగా.. జీవితంలో తాను తిన్న అత్యుత్తమ థాలీని తినిపిస్తానని అన్నారని విశ్వనాథన్ పేర్కొన్నారు. ఛాంపియన్‌షిప్ ముగిసిన అనంతరం మోదీనే స్వయంగా తనను రాష్ట్ర అతిథి గృహానికి తీసుకెళ్లి థాలీ తెప్పించి వడ్డించారని గుర్తు చేసుకున్నారు. ఆయనతో కలిసి భోజనం చేయడం ఎప్పటికీ మరిచిపోలేనన్నారు. చిన్న చిన్న విషయాలను కూడా గుర్తుంచుకుంటారు కాబట్టే మోదీ గొప్ప నాయకుడిగా ఎదిగారని పొగిడారు. ప్రధాని మోదీ క్రమశిక్షణ, కార్యదక్షతకు మారుపేరని పేర్కొన్నారు.

# ముగిసిన ఐటీఆర్ గడువు..

## బిలేటెడ్ రిటర్న్స్ ఎలా ఫైల్ చేయాలంటే?




2025–26 మదింపు సంవత్సరానికి గాను ఐటీఆర్ దాఖలు చేసేందుకు గడువు ముగిసిపోయింది. ఇన్‌కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్ పోర్టల్‌లో సాంకేతిక సమస్యలు ఏర్పడడంతో యూజర్ల ఫిర్యాదు మేరకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు ఒకే ఒక్కరోజు గడువు పొడిగించిన సంగతి తెలిసిందే. మంగళవారం సాయంత్రం వరకు 7 కోట్లమంది పన్ను చెల్లింపుదారులు రిటర్నులు దాఖలు చేశారు. అయితే గడువు ముగిసినా ఐటీఆర్ ఫైల్ చేయడానికి అవకాశం ఉంది. గడువు ముగిసిన తర్వాత చేసే ఫైలింగ్‌ను బిలేటెడ్ రిటర్న్స్ అంటారు. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 139(4) ప్రకారం ఆలస్యంగా రిటర్నులను మదింపు సంవత్సరంలో డిసెంబరు 31వ తేదీ వరకు దాఖలు చేయొచ్చు. ఐటీఆర్‌ను సమర్పించడంలో ఆలస్యమైతే, ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 234ఎఫ్ కింద ఆలస్యపు రుసుము విధిస్తారు. ఈ ఫీజు ఆదాయం స్థాయిని బట్టి మారుతుంది.

- రూ.5 లక్షల లోపు ఆదాయం ఉంటే.. రూ.1,000.
- రూ.5 లక్షలకు మించి ఆదాయం ఉన్నవారు రూ.5,000.
- ఒకవేళ ఆదాయం పన్ను పరిధిలో లేకపోతే రుసుము ఉండదు.
- గడువు తేదీలోగా రిటర్నులు దాఖలు చేయకపోతే, సెక్షన్ 234ఏ కింద వడ్డీ పడుతుంది. ఇది చెల్లించని పన్ను మొత్తంపై నెలకు 1 శాతం చొప్పున ఉంటుంది.

### ఈ బిలేటెడ్ ఐటీఆర్‌ను ఎలా ఫైల్ చేయాలంటే..?

- ఇన్‌కమ్ ట్యాక్స్ పోర్టల్‌లోకి వెళ్లి లాగిన్ అవ్వాలి
- తొలుత ఇ–ఫైల్ తర్వాత ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్‌ను సెలెక్ట్ చేసి, ఫైల్ ఇన్‌కమ్ ట్యాక్స్‌పై క్లిక్‌చేయాలి
- సంబంధిత మదింపు సంవత్సరాన్ని తర్వాత 'ఆన్‌లైన్' మోడ్‌ను ఎంచుకోవాలి
- అలాగే అప్లికేషన్ స్టేటస్ (ఉదాహరణకు వ్యక్తిగత/హెచ్‌యూఎఫ్ వంటివి)ను సెలెక్ట్ చేసుకోవాలి
- రిటర్న్స్ దాఖలు చేసే వ్యక్తికి వర్తించే ఐటీఆర్ ఫామ్‌ను ఎంచుకోవాలి




### యూట్యూబ్‌లో కంటెంట్ క్రియేటర్ల కోసం

## కొత్త ఏఐ ఫీచర్లు

ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ యాప్ యూట్యూబ్ తాజాగా నిర్వహించిన 'మేడ్ ఆన్ యూట్యూబ్' ఈవెంట్‌లో పలు కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత ఫీచర్లను ఆవిష్కరించింది. కంటెంట్ క్రియేటర్లకు ఉపయోగపడే విధంగా షార్ట్స్, పాడ్‌కాస్ట్, లైవ్‌స్ట్రీమింగ్‌లో పలు కొత్త ఏఐ టూల్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ఏఐ టూల్స్‌ను ఉచితంగా అందిస్తోంది. వీటి ద్వారా క్రియేటర్లు వీడియో బ్యాక్‌గ్రౌండ్లు, సౌండ్‌తో కూడిన క్లిప్‌లను రూపొందించుకోవచ్చు.

### గూగుల్ వియో3..

వియో3.. వీడియో జనరేట్ చేసేందుకు వాడే ఏఐ మోడల్. దీని ద్వారా 480 క్వాలిటీ వీడియోలను జాప్యం లేకుండా ఉచితంగా సృష్టించుకోవచ్చని యూట్యూబ్ తన బ్లాగ్ పోస్ట్‌లో తెలిపింది. ప్రస్తుతం ఈ ఫీచర్ అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో అందుబాటులో ఉంది. త్వరలోనే ఇతర దేశాల్లో అందించనున్నట్లు సమాచారం. క్రియేటర్లు తమ యూట్యూబ్ యాప్‌లోని 'క్రియేట్' ఆప్షన్‌ను ఎంచుకొని.. టాప్‌లో కుడివైపు కనిపించే 'sparkle icon'పై క్లిక్ చేసి ఈ ఫీచర్‌ను ఉపయోగించుకోవచ్చు. స్టిల్ ఫొటోలు ఉపయోగించి వీడియోలు తయారు చేసుకోవడం, తమ వీడియోలకు 'పాప్ ఆర్ట్' లేదా 'ఒరిగామి' లుక్ ఇవ్వడం, ప్రాంప్ట్ ద్వారా క్యారెక్టర్, ప్రాప్, ఎఫెక్ట్‌లను చేర్చుకోవడం వంటివి చేసుకోవచ్చు. మరికొన్ని నెలల్లో ఈ ఫీచర్లు అందుబాటులోకి రానున్నాయి.

### పాడ్‌కాస్ట్‌లోనూ..

యూట్యూబ్ పాడ్‌కాస్ట్స్‌లో కూడా వియో 3 ఏఐని యూట్యూబ్ ఇంటిగ్రేట్ చేస్తోంది. దీని సాయంతో పాడ్‌కాస్టర్‌లు పూర్తి ఎపిసోడ్‌ల నుంచి వీడియో క్లిప్‌లు, షార్ట్స్ తయారు చేసుకోవచ్చు. వీడియో రికార్డింగ్ లేని సందర్భాల్లో, కేవలం ఆడియో ఫైల్ ఆధారంగా కస్టమైజ్ చేయదగిన వీడియోను ఈ ఏఐ టూల్ సృష్టిస్తుంది.

## లిస్టింగ్‌లో అదరగొట్టిన అర్బన్ కంపెనీ..

### 58 శాతం ప్రీమియంతో అరంగేట్రం

**దిల్లీ:** యాప్ వేదికగా హెూమ్ సర్వీసెస్ అందించే అర్బన్ కంపెనీ షేర్లు లిస్టింగ్‌లో అదరగొట్టాయి. బుధవారం 57.8 శాతం ప్రీమియంతో అరంగేట్రం చేశాయి. ఇష్యూ ధర రూ.103తో పోలిస్తే ఎన్ఎస్ఈలో రూ.162.25 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టాయి. లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్లు రాణించాయి. ఒకదశలో షేరు ధర రూ.179 వరకూ వెళ్లింది. అది ఇష్యూ ధర కంటే 73.8 శాతం అధికం. రూ.1900 కోట్లు సమీకరించేందుకు ఐపీఓకు వచ్చిన అర్బన్ కంపెనీ.. ఈనెల 12 వరకు సబ్‌స్క్రిప్షన్‌కు అందుబాటులో ఉంచింది. చివరి రోజైన గత శుక్రవారం నాటికి 103.63 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. ఎన్ఎస్ఈ డేటా ప్రకారం.. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 10 కోట్ల షేర్లకు గానూ 1106 కోట్ల బిడ్లు దాఖలయ్యాయి. కేటగిరీ వారీగా చూస్తే.. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా 140.20 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 74.04 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 39.25 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యింది. ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను టెక్నాలజీ అభివృద్ధికి, క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కార్యాలయాల లీజు చెల్లింపులకు, మార్కెటింగ్ కార్యకలాపాలు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు కంపెనీ వినియోగించనుంది. కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ, మోర్గన్ స్టాన్లీ ఇండియా కంపెనీ, గోల్డ్‌మన్ శాక్స్ సెక్యూరిటీస్, జేఎం ఫైనాన్షియల్ బుక్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

Printed, published and owned by **VELLENKI JAYAPAL REDDY**, printed at **M/s KAKATIYA PRINTERS**, H-No: 24-91/72/1, Block No. 29, Plot Nos 72, 73 and 74, Lakshminarayana Nagar IDA Uppal, Uppal Mandal, Medchal-Malkajgiri Dist, Telangana-39, Published at H-No: 3-125/92/86, Anaghapuri Colony, Boduppal, Medipally Mandal, Medchal-Malkajgiri Dist, Telangana- 92, Editor: **VELLENKI JAYAPAL REDDY**, Cell No: **9346984911, 9133445456**, RNI NO: TELTEL/2023/84471, website: www.nedudailynews.com, e-mail: vellenkijayapalreddy@gmail.com